JANA SAINYAM

# జనసైన్యం

ప్రజల పక్షం జనసైన్యం

తెలుగు దినపత్రిక



కరీంనగర్ జిల్లా. సంపుటి 3. సంచిక 283 02 మంగళవారం జూన్ 2026 ఎడిటర్ గుంటపల్లిస్వామి https://epaper.janasainyam.in పేజీలు: 12 రూ.5

# పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి

జనసైన్యం సిటి

హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పిన తరువాతనే నవ నిర్మాణ సభ పెట్టుకోవాలి..తెలంగాణ అస్థిత్వం,ఆత్మగౌరవం దెబ్బతీసేలా మాట్లాడిన పవన్ కళ్యాణ్ బీజేపీ ఎజెండా మోస్తున్నారు.తెలంగాణ మీద విషం కక్కి తెలంగాణ ప్రజల చూపు పడితే కోనసీమ కొబ్బరి చెట్లు ఎండిపోతున్నాయని చెప్పిన పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి.తెలంగాణ ఏర్పడితే 11 రోజులు అన్నం మానేసినా అని బహిరంగంగా చెప్పిన వ్యక్తి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొంటే మాకు అభ్యంతరం లేదు కానీ ఇక్కడ నవ నిర్మాణ సభ పెడితే తీవ్ర ఆక్షేపిస్తున్నాం.కన్న తల్లికి గాజులు కొనలేని వాడు పినతల్లి కి ఒడ్డాణం చేస్తారని సమేత ఉంది.. కుట్ల రాయి తీయలేని వాడు..ఎట్లా రాయి తీస్తాడా..రేపు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం దీనిని ప్రతి తెలంగాణ బిడ్డ వేడుకల పండగల జరుపుకుంటాం..ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కలిసి విడిపోయిన రాష్ట్రంగా మాకు ప్రేమ ఉంటది..భారతీయులుగా ఇతర రాష్ట్రాలను గౌరవించాలి..అవమాన పరుచుకోవద్దు..తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొనాలనుకుంటే ఎవరైనా పాల్గొనచ్చు..ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి గా చేయలేనిది ఇక్కడికి వచ్చి నవ నిర్మాణ సభ పెడితే ఎవరు వినడానికి సిద్ధంగా లేరు..తెలంగాణ ఏర్పడితే 11 రోజులు అన్నం తినను అన్న వెధవ వచ్చి. ఇక్కడ తెలంగాణ పట్ల మొసలి కన్నీరు కారిస్తే ఒప్పుకోము వాస్తవంగా పవన్ కళ్యాణ్ సినిమా నటుడు .. . తెలంగాణ లో విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడి తెలంగాణ వాతావరణాన్ని కలుషితం చేయాలని బీజేపీ తో లోపాయికారి ఒప్పందం చేసుకొని పవన్ కళ్యాణ్ ఈ నటన స్టార్ట్ చేశారు..2014 లో నేను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు పోచేస్తున్నప్పుడు పవన్ కళ్యాణ్ ఇక్కడికి వచ్చారు.. తొడకలు తీస్తాం అని చెప్పం..తెలంగాణ కళ్ళ దృష్టి పడితే కోనసీమ కొబ్బరి చెట్లు



మంత్రి పొన్నం ప్రభాకర్

ఎండిపోయాయనీ చెప్పిన పవన్ కళ్యాణ్ తెలంగాణ రక్తం ఉన్న ఏ బిడ్డ ఆయన సభకు పోరు..

బీజేపీ రెన్యుమనేషన్ ఇస్తే ఇక్కడికి రాలేదని కొండగట్టు అంజన్న మీద ప్రమాణం చేసి చెప్పు పవన్ కళ్యాణ్..

మాకు అస్సాం కంటే ఆంధ్రప్రదేశ్ దగ్గర.. ఆంధ్రప్రదేశ్ తో సంత్సంబంధాలు ఉండాలని కోరుకుంటాం..తెలంగాణ ఏర్పడితే 11 రోజులు అన్నం తినలేదని అన్న దానికి సమాధానం చెప్పు..తెలంగాణ కోసం పార్లమెంట్ సభ్యుడిగా ,సకల జనుల సమ్మె ద్వారా తెలంగాణ కోసం పోరాటం చేసినం..తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు ,పోరాట యోధులను గుర్తించాలని ప్రభుత్వం కమిటీ వేసి ముందుకు పోతుంది.. వారిని గుర్తించి గౌరవించాలని ప్రభుత్వం కార్యక్రమం చేస్తుంది..తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన ఆయన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు ఇక్కడే ఎందుకు సభ పెడుతున్నారు..

నవ నిర్మాణ సభ గుజరాత్ ,కేరళ , ఉత్తర ప్రదేశ్ ,తమిళనాడు లో ఎందుకు పెట్టడం లేదు..బీజేపీ డైరెక్షన్ లో తెలంగాణ లో విద్వేషాలు రెచ్చగొట్టి వైషమ్యాలు రెచ్చగొట్టేలా చేస్తే ఊరుకోరు.. పవన్ కళ్యాణ్ పైసలు ఇస్తే ఏం నటన చేయమంటే ఆది చేస్తాడు..మీరు సినిమా నటులు ఏమైనా మాట్లాడొచ్చు.. కానీ తెలంగాణ పై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం..మా తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని గాయపరిచేలా మాట్లాడిన వ్యక్తి వహిస్తే సహించం..పవన్ కళ్యాణ్ అభిమానులు సినిమా చూడండి కానీ మన తెలంగాణ అస్తిత్వం మీద దాడి చేస్తే ఎవరు చూస్తూ ఊరుకోరు.

ఇది ప్రజాస్వామ్య దేశం. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం నడుస్తోంది.ప్రజాస్వామ్యంలో ఎవరు ఎక్కడైనా సభలు సమావేశాలు పెట్టుకోవచ్చు. హైదరాబాదులో పవన్ కళ్యాణ్ నవనిర్మాణ సభ పేరు వెనుక ఆంతర్యం ఏమిటి.? బిజెపికి తెలంగాణను తాకట్టు పెట్టడమే మీరు స్థాపించే నవనిర్మాణమా? మీకు ఏపీ ప్రజలు ఆశీర్వదించి అధికారం ఇచ్చారు. అక్కడ చూయించండి మీ నవనిర్మాణము. కూట్లే రాయి తీయకుండా ఎట్ల రాయి ఇస్తానని బయలు తేరడం ఎందుకు? పవన్ కళ్యాణ్ నవనిర్మాణ సభలు బిజెపి పాలిత గుజరాత్ మధ్యప్రదేశ్ లో ఉత్తర ప్రదేశ్ లో ఎందుకు ఏర్పాటు చేయడం లేదు?మీ బాస్ మోదీ ను మెప్పించడానికి తెలంగాణ లో సభ పెడుతున్నారా..? తెలంగాణలో సభ ఏర్పాటు చేయాలి. నాలుగు రెచ్చగొట్టే మాటలు మాట్లాడాలి. ఇక్కడ జనాలు తన్నుకు చావాలి . ఇదేనా మీ పవనిజం?

అనువనవున తెలంగాణ వ్యతిరేకతను నింపుకున్న పవన్ కళ్యాణ్ మొదట తెలంగాణ వాదులకు క్షమాపణ చెప్పాలి. తక్షణమే తెలంగాణ ప్రజలకు మీరు క్షమాపణలు చెప్పాలి..

తెలంగాణ ద్వేషి పవన్ కళ్యాణ్. ఇక్కడ విద్వేష రాజకీయాలు చేస్తామంటే ఊరుకునేది లేదు. ఇక్కడ బిజెపి పప్పులు ఉడకక... ఏజెంట్ గా పవన్ కళ్యాణ్ ఇక్కడికి పంపిస్తున్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణకు చేసిన ఏమీ లేదు. అందుకే ఇక్కడ బిజెపి దొడ్డిదారిన పవన్ కళ్యాణ్ ను పంపిస్తోంది. హీరోగా పవన్ కళ్యాణ్ ను అభిమానిస్తాం, ఆదరిస్తాం.. కానీ రాజకీయ నాయకుడిగా తెలంగాణ వ్యతిరేకిగా ముద్ర ఉన్న పవన్ కళ్యాణ్ ను నిలదీస్తాం.

పవన్ సార్ధక నామదేయుడు. ఆయన వ్యవహార శైలి గాలివాట చందం. చేగువేరా టీ షర్టుతో ప్రారంభమైన ప్రస్థానం.. ఇప్పుడు మోడీ నీకు కౌగిలించుకొని ప్రజల చేత చీకట్టుకునే పరిస్థితి తెచ్చుకున్నాడు. తెలంగాణలో నువ్వు ఉద్ధరించేది ఏంటి పవన్ కళ్యాణ్... ఏపీ ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నారు ఆదుకో. విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేస్తుంటే గుడ్లు అప్పగించి చూసింది నువ్వు. కృష్ణపట్నం గంగవరం పోర్టులు పదానికి కట్టబెట్టిన మోడీని ప్రశ్నించని చేతగానితనం నీది. దేశంలో పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెరుగుతుంటే మారు మాట్లాడనిది నువ్వు. జనగణనలో కులగన చేపట్టకపోతే నోరు మెదపనిధి నువ్వు. సినిమాల్లో దేశభక్తి చూపించడం కాదు నిజజీవితంలో దేశభక్తి చూయించు పవన్ కళ్యాణ్.

దేశంలో నిరుద్యోగం పెరుగుతుంది. నిరుద్యోగులంతా ఇబ్బంది పడుతున్నారు. మీ ఫ్యాన్స్ చాలామంది నిరుద్యోగులే ఉన్నారు. చేతనైతే వారికి ఉద్యోగాలు ఇప్పించు. కేవలం జై జైలు కొట్టించుకొని పస్తులు ఉంచడం తగదు.

# ఈటెలపై మళ్లీ అదే కుట్రలు

జనసైన్యం సిటి

ఈటెల రాజేందర్ పై ఎప్పటి లాగే మళ్ళీ మళ్ళీ అదే కుట్రలు కుతంత్రాలు అదే కుళ్లు . ఈటల రాజేందర్ మీద... అర్ధరాత్రి ఫ్లెక్సీలు కట్టించిన చిల్లర గాళ్ళకు మీకు మాత్రమే ఈ ఖండన .......కర్మ ఎవరిని వదిలిపెట్టదు కర్మ సిద్ధాంతం ప్రాప్తి కలుగును మీకు అనుభవించక తప్పదు సిద్ధంగా ఉండండి ?మల్కాజిగిరి లోక్ సభ సభ్యులు ఈటల రాజేందర్ పై అసత్య ప్రచారం చేస్తున్నారు. దీన్ని బిజెపి ఖండిస్తుంది. బిజెపి ఎదుగుదలను చూసి ఓర్వలేక ఇలా చేస్తున్నారు.. బెంగాల్ లో టీఎంసీ నుండి పార్టీలోకి సువెందు అధికారి వస్తే ఆహా ఓహో అంటాం మనం.అస్సాంలో హిమంత బిశ్వ శర్మ వస్తే అభినవ ఛత్రపతి అంటూ పొగిడాం, మనం అదే మన రాష్ట్రంలో మాత్రం ఇరవై సంవత్సరాల పాటు ప్రత్యేక రాష్ట్రం ఉద్యమం కోసం పోరాడిన బిసి బిడ్డ వస్తే మాత్రం ..ఎపుడో విద్యార్థి దశలో P D S Uలో ఉంటే మాత్రం మనం ఆయన్ని నమ్మం ఇంకా ఎర్రజెండా బిడ్డ అని నిందలు మోపుతాం మనం .ఆయనేం అందరిలాగా పదవుల కోసం పార్టీలు మారలేదు మరే వాడు కూడా కాదు ఈటెల రాజేందర్ .అధికార పార్టీ లో ఉండి ఆయనకి ఇబ్బందులు వస్తాయి అని తెలిసినా కూడా జెండకి మేము కూడా ఓనర్లం అని చెప్పిన దమ్మున్న నేత ఈటల రాజేందర్ .ప్రత్యేక రాష్ట్రం కోసం ఐదుగురు సీఎం లతో కొట్లాడి నా ఉద్యమ ధీరుడు ఈటల అన్న,ఏ రోజు డబ్బుల సంచులతో వచ్చి లీడర్ అయిన వ్యక్తి కాదు ఈటల రాజేందర్ .బిజనం గుండెల్లో నుండి వచ్చిన జననేతలిఈటల అన్న బీజేపీ లో ఉండాలి .అంటే ముందు నుండి ఉండి ఉంటే మాత్రమే ఉండాలా మధ్యలో వస్తే ఉండొద్దా? ఇాడీవ్రూ లో పని చేసిన వాడు పోయి కాంగ్రెస్ అధ్యక్షుడు కాలేదా అలా అనుకుంటే వాడు బీజేపీలోనే ఉండాలి గా. ఈటల రాజన్న ఎపుడూ సిద్ధాంతనికి మాటకు వ్యక్తిత్వానికి కట్టు బడి ఉండే వాడులిఈటల అన్న .ఒకసారి పార్టీలోకి వచ్చాక చచ్చిన పార్టీ మరే వాడు కాదు ఈటల అన్న .ఎందుకంటే ఆయన తెరాస లో ఉన్నపుడు కాంగ్రెస్ సీఎం లు ఎంత ఒత్తిడి తెచ్చిన భూములు గుంజుకున్నా గూండాలు బెదిరించిన పార్టీ నుండి అంత పోయిన కూడా ప్రత్యేక రాష్ట్రం కోసం అలాగే ఉన్నాడు ఈటల అన్న .ఈ రోజు కూడా ఆయన ఆ పార్టీ లో నుండి ఒక అబద్ధపు ఆరోపణ చేసి ఆ పార్టీ నుండి లిగెంటివేయబడ్డడు తప్ప ఆయన అవకాశం కోసం మారలేదు అలా దొంగ దొర అపవాదు మోపి చేసిన దొర పరిస్థితి ఇప్పుడు ఫామ్ హౌస్ కు పరిమితం కాలేదా అదే అంటారు కర్మఫలం ఈటల రాజేందర్ విషయంలో ఆ తదుపరి అక్కున చేర్చుకున్న పార్టీ ని ప్రాణం పోయిన వదలడు ఈటల అన్న .రాబోయే రోజుల్లో పక్క రాష్ట్రాల్లో మీరు చూసి మురిసిపోయిన వాళ్ళను మించి పోతాడు అన్న రాజన్న ఈటల అన్న....



పార్టీ ఎదగాలి అధికారంలోకి రావాలి అనుకున్న వాడు నాలాగే ఆలోచన చేస్తాడు,వ్యక్తి మాత్రమే ఎదగాలి అనుకునే వారు భజన చేస్తాడు పార్టీని పక్కన పెట్టి పార్టీ వల్ల మాత్రమే మీకు పేరు వచ్చింది.కానీ మీ వల్ల పార్టీ కి పేరు వచ్చింది అని గొప్పలు చెప్పుకోకండితిప్పలు పడతారు... ఎంతటి వారి కైనా పార్టీ లేకపోతే ఎవరికి మనుగడ ఉండదు..మీరు ఉన్న లేకున్నా పార్టీ ఉంటది. ఎవరు తవ్వుకున్న గోతిలో వారే పడతారు అన్నది ఎంత నిజమో ఈటల అన్న విషయంలో కూడా రాబోయే రోజుల్లో కర్మ సిద్ధాంతం ఎవ్వరిని వదిలిపెట్టదు .. జంగాలపల్లి కుమార్ అన్నారు.

# ప్రాణం తీసిన ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్



**జగిత్యాల జనసైన్యం**

జగిత్యాల జిల్లా మొబైల్‌లో ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ చూస్తూ వాహనం నడపడం ఓ యువకుడి ప్రాణాన్ని బలితీసుకుంది. డ్రైవింగ్ చేస్తూ థార్ వాహనం అదుపుతప్పి బావిలోకి దూసుకెళ్లిన ఘటన తెలంగాణలోని జగిత్యాల రూరల్ మండలం మోరపెల్లి గ్రామంలో చోటుచేసుకుంది.సమాచారం ప్రకారం, నివేష్, అశ్విన్, అరుణ్ ముగ్గురు థార్ వాహనంలో ప్రయాణిస్తూ మొబైల్‌లో ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ వీక్షిస్తున్నారు. ఈ క్రమంలో డ్రైవింగ్ చేస్తున్న సమయంలో వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న బావిలోకి దూసుకెళ్లింది.ఈ ప్రమాదంలో డ్రైవింగ్ చేస్తున్న జగిత్యాలకు చెందిన అరుణ్ బావిలో మునిగి మృతి చెందగా, నివేష్, అశ్విన్ సురక్షితంగా బయటపడ్డారు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

డ్రైవింగ్ సమయంలో మొబైల్ వినియోగం, వీడియోలు చూడడం ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తుందని పోలీసులు హెచ్చరిస్తున్నారు.


# ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టం తేవాలి

## డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కేలోత్ సాయికుమార్



**జనసైన్యం సిటి**

రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరిగిపోతున్న ప్రైవేట్ పాఠశాలల ఫీజులను అరికట్టేందుకు ప్రభుత్వం తక్షణమే "ఫీజుల నియంత్రణ చట్టం" తీసుకురావాలని ఃూఖీ× రాష్ట్ర కార్యదర్శి కెలోత్ సాయికుమార్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విద్యా వ్యాపారమే పరమావధిగా సాగుతున్న ప్రైవేట్ విద్యాసంస్థల ధనదాహానికి సామాన్య, మధ్యతరగతి తల్లిదండ్రులు బలైపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫీజుల పేరుతో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు తల్లిదండ్రుల నడ్డి విరుస్తున్నాయని మండిపడ్డారు. విద్యా ప్రమాణాలను పెంచడం పక్కన పెట్టి, కేవలం లాభార్జనే ధ్యేయంగా విద్యాసంస్థలను నడుపుతున్నారని విమర్శించారు.ప్రభుత్వ అనుమతులు లేకుండా, విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలల ప్రాంగణాల్లోనే పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, టై, బెల్ట్, మరియు యూనిఫామ్‌లను విక్రయిస్తూ ప్రైవేట్ యాజమాన్యాలు దోపిడీకి తెరలేపుతున్నాయి అని మండిపడ్డారు.బయట మార్కెట్ కంటే రెట్టింపు ధరలకు ఈ వస్తువులను పాఠశాలల్లోనే కొనాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకురావడం అన్యాయం అని అన్నారు .కళ్ళ ముందే ఇంతటి దోపిడీ జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక ఉన్న అంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు.ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులను క్రమబద్ధీకరించడానికి తక్షణమే ఒక బలమైన ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి.నిబంధనలు ఉల్లంఘించి స్కూల్ క్యాంపస్‌లలో పుస్తకాలు, యూనిఫామ్‌లు విక్రయిస్తున్న విద్యాసంస్థలపై అధికారులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి.ప్రతి పాఠశాలలో ఫీజుల వివరాలను, నిబంధనలను పారదర్శకంగా బోర్డులపై ప్రదర్శించేలా చూడాలి.సామాన్యుడికి విద్యను దూరం చేస్తున్న ఇటువంటి వ్యాపార ధోరణిపై విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి, తనిఖీలు చేపట్టాలని, లేనిపక్షంలో తల్లిదండ్రులను బలోపేతం చేస్తూ ఃూఖీ× ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని సాయికుమార్ హెచ్చరించారు.




# 03 జూన్ రోజు సైకిల్ ర్యాలీలో అందరం పాల్గొందాం

**జనసైన్యం సిటి**



03 జూన్ 2026 రోజు ప్రపంచ సైక్లింగ్ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆ ఏ. జె. పెడల్స్ సంయుక్తంగా నిర్వహించే సైక్లింగ్ ర్యాలీలో ఔత్సాహిక సైక్లిస్టులు, సైక్లింగ్ క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ చైర్మన్ డా.వి. నరేందర్ రెడ్డి, అధ్యక్షులు కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డిలు మరియు ఇతర బాధ్యులు విజ్ఞప్తిచేశారు. నగరంలోని వావిలాలపల్లి లో గల అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన సైకిల్ ర్యాలీ పోస్టర్ను విడుదల చేసి మాట్లాడుతూ 03 జూన్ రోజున ఉదయం 5:30 గంటలకు తెలంగాణ చౌక్ నుంచి ఎలగందల వరకు సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ర్యాలీలో పాల్గొని పూర్తి చేసిన సైక్లిస్టులకు ప్రశంసా పత్రాలు అందజేస్తామని తెలిపారు. ఆసక్తి కలిగిన అన్ని వయసుల వారు ఈ ర్యాలీలో తమ సైకిళ్లతో పాల్గొన వచ్చని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు నిత్యం విధిగా సైక్లింగ్ చేయడం వల్ల వ్యక్తిగత ఆరోగ్యం కలుగుతుందని, పర్యావరణ పరిరక్షణ కూడా జరుగుతుందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న యుద్ధ సంక్షోభాల వల్ల చమురు కొరత ఏర్పడడం, చమురు ధరలు పెరగడం వంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తాయని, దినికి విరుగుడుగా శిలాజ ఇంధన వాహనాల వినియోగాన్ని తగ్గిస్తూ, సైక్లింగ్‌ను ప్రతి ఒక్కరు తమ దినచర్యలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆసక్తి గలవారు 03 జూన్ రోజు ఉదయం 5:30 గంటలకు తెలంగాణ చౌరస్తా వద్ద సైకిళ్ళతో హాజరు కావాలని కోరారు. ఈ గోడ ప్రతి ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సురభి వేణుగోపాల్, కోశాధికారి వి.జగదీశ్వరా చారి, కార్యవర్గ సభ్యులు అఖిల్ రెడ్డి, డా: వద్దూరి శ్రీనివాస్, ఎం మహేందర్ & తదితరులు పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు 9032762247 & 9398230614 నందు సంప్రదించగలరని తెలిపారు.

# "బండి" కోసం మండు టెండలో "సైకిల్ యాత్ర

**జనసైన్యం సిటి**



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను రాజకీయంగా దెబ్బతీసేందుకు జరుగుతున్న కుట్రల నుండి కాపాడటంతోపాటు ఆయనకు మానసిక ప్రశాంతత కల్పించాలని కోరుతూ తిరుపతికి చెందిన 46 ఏళ్ల జాతీయ వాది పెరుగు వెంకటేశ్వర్లు "సైకిల్ యాత్ర" చేపట్టారు. తిరుపతి అలిపిరి వద్ద గంగమ్మకు మొక్కులు చెల్లించుకుని "శక్తి సంకల్ప యాత్ర" పేరుతో గత నెల 25న సైకిల్ యాత్ర ప్రారంభించారు. తిరుపతి మీదుగా మొదలైన సైకిల్ యాత్ర ఒంటిమిట్ట, కడప, నంద్యాల, మైదుకూరు, కర్నూలు మీదుగా తెలంగాణలో అడుగుపెట్టారు. అలంపూర్ మీదుగా పెబ్బేరు, జడ్చర్ల, బాలానగర్, షాద్ నగర్, శంషాబాద్ మీదుగా హైదరాబాద్ చేరుకున్నారు. ప్రతిరోజు సగటున 85 కి.మీల చొప్పున సైకిల్ తొక్కుకుంటూ ఈరోజు హైదరాబాద్ కు చేరుకున్నారు. వాస్తవానికి తిరుపతి నుండి కరీంనగర్ వరకు "శక్తి సంకల్ప యాత్ర" చేపట్టిన పెరుగు వెంకటేశ్వర్లు... బండి సంజయ్ కుమార్ హైదరాబాద్ లోనే ఉన్నారని సమాచారం రావడంతో నేరుగా బంజారాహిల్స్ లోని కేంద్ర మంత్రి బండి సంజయ్ నివాసానికి చేరుకున్నారు. పెరుగు వెంకటేశ్వర్లు సైకిల్ యాత్ర గురించి బీజేపీ కార్యకర్తల నుండి సమాచారం అందుకున్న బండి సంజయ్ పెరుగు వెంకటేశ్వర్లును తన నివాసానికి సాదరంగా ఆహ్వానించారు. తాను జాతీయ వాదినని, జాతీయ వాదులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉండాలనే సంకల్పంతో ఈ యాత్ర చేపట్టానని ఈ సందర్భంగా పెరుగు వెంకటేశ్వర్లు సంజయ్ కు తెలిపారు. మండుటెండను లెక్క చేయకుండా జాతీయ వాదులకు అండగా నిలుస్తూ పెరుగు వెంకటేశ్వర్లు చేస్తున్న "శక్తి సంకల్ప యాత్ర" అభినందనీయమన్నారు. అనంతరం పెరుగు వెంకటేశ్వర్లును శాలువాతో సన్మానించడంతోపాటు భోజన ఆతిథ్యమిచ్చారు. ఈ సందర్భంగా పెరుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశం కోసం, ధర్మం కోసం, హిందుత్వం కోసం జాతీయవాది బండి సంజయ్ చేస్తున్న పోరాటాన్ని చూసి ఆయన అభిమానిగా మారానన్నారు. ఇటీవల కాలంలో బండి సంజయ్ పై జరుగుతున్న దుష్ప్రచారాన్ని చూసి తీవ్ర కలత చెందానని వాపోయారు. బండి సంజయ్ లాంటి జాతీయ వాది ఈ దేశానికి ఎంతో అవసరమని, అందుకే బండి సంజయ్ బాగుండాలని ఆయనకు జాతీయ వాదులంతా అండగా నిలవాలని కోరుతూ "శక్తి సంకల్ప యాత్ర" పేరుతో తిరుపతి నుండి హైదరాబాద్ వరకు సైకిల్ యాత్ర చేపట్టినట్లు తెలిపారు. సైకిల్ యాత్రలో భాగంగా ప్రతిరోజు రాత్రి దేవాలయంలో బస చేసేవాడనని, మరుసటి రోజు ఆలయంలో బండి సంజయ్ బాగుండాలని పూజ చేసిన అనంతరం సైకిల్ యాత్ర చేసేవాడనని చెప్పుకొచ్చారు.

# ఖేతీ బచావో అభియాన్ కార్యక్రమం



**జనసైన్యం సిటి**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని కేశాపూర్, కొజన్‌కొత్తూర్ గ్రామాలలో ఖేతీ బచావో అభియాన్ కార్యక్రమం సోమవారం మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ నిర్వహించారు. నేల ఆరోగ్యాన్ని పరిరక్షించడం మరియు సుస్థిర వ్యవసాయాన్ని ప్రోత్సహించడం , రైతులకు సమీకృత పోషక యాజమాన్యం, నానో యూరియా, నానో డీఏపీ వినియోగం, యూరియా బుకింగ్ యాప్, రైతు రిజిస్ట్రీ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. రైతులు సహజ వ్యవసాయ పద్ధతులను క్రమంగా అవలంబించాలని,పంట అవశేషాలను తగలబెట్టడం వల్ల నేల సారం తగ్గడంతో పాటు పర్యావరణానికి నష్టం కలుగుతుందని, అటువంటి చర్యలకు రూ.5 వేల నుండి రూ.25 వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని ఎఓ రాజ్ కుమార్ తెలిపారు.వరి సాగులో వినియోగదారుల ఆదరణ పొందిన సన్న రకాలైన బిపిటి-5204, తెలంగాణ సోనా, హెచ్ఎంటి, జై శ్రీరామ్, కె ఎన్ ఎం-1638, జె యల్ -1798 రకాలను సాగు చేసి మెరుగైన ధరతో పాటు ప్రభుత్వం అందించే బోనస్ ను పొందవచ్చునని రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు చల్లా రక్షిత,బోనగిరి స్వాతి వ్యవసాయ విస్తరణ అధికారి వినోద్ , రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రన్నింగ్ కాలమ్

తారసపడితే ఎవరైనా
తప్పక తాగేది ఒకటి
ఉన్నోళ్లకు లేనోళ్ళకు
ఉడుకు నీళ్ళదాహం టీ

నలుగురు కూడినచోట
తేనీటి విందు తప్పదు
అతిథి మర్యాదలకైన
అదికాక వేరే నప్పదు



-పెనుగొండ బసవేశ్వర్..

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో పర్యావరణ అవగాహన పోటీలు

**జనసైన్యం సిటి**

పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్య సంరక్షణ, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో విద్యార్థినుల భాగస్వామ్యాన్ని పెంపొందించే ఉద్దేశ్యంతో కరీంనగర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి)లో తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో జూన్ 3, 2026న వివిధ పర్యావరణ అవగాహన పోటీలను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రస్తుత కాలంలో వాతావరణ మార్పులు, కాలుష్యం, అడవుల నరికివేత, నీటి కొరత వంటి సమస్యలు ప్రపంచాన్ని సవాలు చేస్తున్న నేపథ్యంలో యువతలో పర్యావరణ స్పృహ పెంపొందించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఈ లక్ష్యంతో కళాశాలలో పర్యావరణ అంశాలపై పోస్టర్ తయారీ, వీధి నాటకం, గ్రీన్ ఫిల్మ్/రీల్ మేకింగ్, వాదోపవాద పోటీ, క్విజ్, నినాద రచన, ఫోటోగ్రఫీ మరియు బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్ వంటి సృజనాత్మక పోటీలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ పోటీల ద్వారా విద్యార్థినులు తమ ఆలోచనలను కళాత్మకంగా వ్యక్తీకరించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన వినూత్న సందేశాలను సమాజానికి చేరవేయగలరని నిర్వాహకులు తెలిపారు. ముఖ్యంగా వ్యర్థ పదార్థాల పునర్వినియోగం, హరిత జీవన విధానం, ప్రకృతి సంరక్షణ, వనరుల సద్వినియోగం వంటి అంశాలపై విద్యార్థినుల్లో అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. '»Be the Change, Make it Green" అనే నినాదంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని, హరిత భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు ప్రత్యేక గుర్తింపు, ప్రశంసలు అందజేయనున్నట్లు తెలిపారు. కళాశాల విద్యార్థినులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పోటీలకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం కళాశాల ఎకో క్లబ్ కన్వీనర్ డా. ఎన్. మనోజ్ కుమార్ ను 9490516611




## బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతిజ్ఞ చేసిన గ్రామ ప్రతినిధులు



శంకరపట్నం: జన సైన్యం

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని గూడెడిపల్లె గ్రామంలో సర్పంచ్ పూర్మ అనుష భాస్కర్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలు బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ, అంగన్‌వాడీ కార్యకర్తలు, వార్డు సభ్యులు పాల్గొని బాల్య వివాహాలను అరికట్టేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. గ్రామంలో ఇటువంటి సామాజిక సమస్యలపై నిరంతరం అవగాహన కల్పిస్తామని తెలిపారు.

# తెలంగాణ - కోటి రతనాల వీణ

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

(02 జూన్ "తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం" సందర్భంగా)




దక్షిణం భారతంలో మహారాష్ట్ర, చత్తీస్‌ఘడ్, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు సరిహద్దులుగా 1,12,077 చ కి మీ విస్తీర్ణంతో దాదాపు 3.86 కోట్ల జనాభా కలిగిన తెలంగాణ రాష్ట్రం దశ్బాల పోరాట ఫలితంగా 02 జూన్ 2014న నాటి ఆంధ్రప్రదేశ్ విభజన ఫలితంగా ఏర్పడింది. హైదరాబాదు రాజధానిగా పలు 33 జిల్లాలతో 66.54 శాతం అక్షరాస్యతతో తెలంగాణ రాష్ట్రం సాంస్కృతిక వారసత్వం, చేనేత పరిశ్రమ, వ్యావసాయ ఆధారిత ఆర్థిక గమనం, ఆకర్షణీయ చారిత్రక కట్టడాలు, విలక్షణ సాఫ్ట్‌వేర్ కేంద్రంగా హైదరాబాదు నగరంతో విరాజిల్లుతున్నది. అనేక ప్రత్యేకతలతో విలక్షణ రీతిలో అభివృద్ధి పథంలో నడుస్తున్న తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రేస్ ప్రభుత్వం పాలనను కొనసాగిస్తున్నది.

**29వ రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భావం:**

స్వాతంత్ర్యానికి ముందు నిజామ్ పాలనలో ఉన్న హైదరాబాదు రాష్ట్రం, 1948లో పోలీస్ ఆక్షన్ (ఆపరేషన్ పోలో) చొరవతో భారతదేశంలో విలీనం కావడం, 01 నవంబర్ 1956న భాష ప్రాతిపదికన ఆంధ్ర ప్రాంతంతో తెలంగాణను కలపడంతో ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాటి ఆంధ్ర ప్రాంత ముఖ్యమంత్రులు/మంత్రులు పెద్దమనుషుల ఒప్పందాన్ని గాలికి వదిలేసి, తీవ్ర వివక్ష చూపుతూ తెలంగాణకు నీళ్ళు, నిధులు, నియామకాల్లో అన్యాయం జరుగుతున్నదని, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు 1969లో తెలంగాణ పరిరక్షణ సమితి పేరుతో చెన్నారెడ్డి, కొండా లక్ష్మన్ బాపూజీ లాంటి మహానుభావుల నేతృత్వంలో ప్రజా ఉద్యానాలు ప్రారంభం అయ్యాయి. 2021లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా 17 మే 2001న కరీంనగర్‌లో సింహగర్జనతో మొదలైన ఉద్యమం ప్రొఫెసర్ కోదండరామ్ నాయకత్వంలో జాయింట్ ఆక్షన్ కమిటీ (జెఏసి), కెసిఆర్ నాయకత్వాన తెలంగాణ రాష్ట్ర సమితి (టిఆర్ఎస్)లు ఏర్పడడంతో శాంతియుత పోరాటాలు ఊపందుకోవడంతో విభజన వాదన మంటలు ఎగిసి పడ్డాయి. సుదీర్ఘ తెలంగాణ రాష్ట్ర ఉద్యమాల్లో కెసిఆర్ దీక్ష, మిలియన్ మార్చ్, సకల జనుల సమ్మె లాంటి ఉద్యమాలతో తెలంగాణ అట్టుడికి పోయింది. 1969 నుండి 2014 వరకు దశాబ్దాలుగా వివిధ దశల్లో కొనసాగిన తెలంగాణ ఉద్యమం దాదాపు 1500లకు పైగా ప్రాణాలను బలిగొంది. ప్రత్యేక తెలంగాణ కోసం 2010లో శ్రీ కృష్ణ కమిటీ ఏర్పడడం. 30 జూలై 2013న ప్రత్యేక తెలంగాణ కోరకు కాంగ్రేస్ వర్కింగ్ కమిటీ తీర్మానం చేయడం, 03 అక్టోబర్ 2013న కేంద్ర మంత్రి మండలి ఆమోదం తెలుపడం, 18 ఫిబ్రవరి 2014న లోకసభలో బిల్లు ఆమోదం పొందడం, 20 ఫిబ్రవరి 2014లో రాజ్యసభ ఆమోదం పొందడం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ విభజన బిల్లు లేదా ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014ను 01 మార్చి 2014న రాష్ట్రపతి ఆమోదం లభించడం, 02 జూన్ 2014న 29వ రాష్ట్రంగా తెలంగాణ అవతరించడం జరిగిపోయింది. అదే సమయంలో ఆంధ్ర ప్రదేశ్ విభజనకు వ్యతిరేకంగా ఆంధ్ర ప్రజలు/పాలకులు పోరాటాలు జరగడంతో చివరకు కాంగ్రేస్, భాజపాలు అంగీకరించడంతో 02 జూన్ 2014న భారత దేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం అవతరించింది.

**తెలంగాణ రాష్ట్ర ప్రత్యేకతలు:**

భారత రాష్ట్రాల్లో 8వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ, తలసరి వార్షిక ఆదాయం 3.08 లక్షలు, 12.8 శాతం సగటు వార్షిక అభివృద్ధి రేటు, ఐటీ పరిశ్రమ ఊపు, పారిశ్రామిక ప్రగతి, వ్యవసాయం/పండ్ల ఉత్పత్తుల్లో ముందంజ, అపారమైన ఖనిజ సంపద, ప్రత్యేక సాంస్కృతిక (పేరిణ, కూచిపూడి, లంబాడీ, గుస్సాడీ నాట్యాలు) వారసత్వం, హస్తకళల కేంద్రం, వైవిధ్యభరిత పండుగలు (బతుకమ్మ, దసరా, సంక్రాంతి, బోనాలు, ఉగాది లాంటివి), పలురకాల రుచికరమైన. ఆహార పదార్థాలు (హైదరాబాదు బిర్యాని, గ్రామీణ వంటలు) లాంటి పలు ప్రత్యేకతలు తెలంగాణ సొంతం. తెలంగాణ రాష్ట్ర జంతువుగా జింక, రాష్ట్ర పక్షిగా పాలపిట్ట, రాష్ట్ర వృక్షంగా జమ్మి చెట్టు, రాష్ట్ర పువ్వుగా తంగేడు పువ్వును నిర్ణయించింది తొలి నూతన ప్రభుత్వం. తెలంగాణ రాష్ట్రంలో చార్మినార్, గోల్కొండ కోట, కుతుబ్ షాహి టోంబ్స్, వరంగల్ కోట, వేయి స్తంభాల గుడి, రామప్ప దేవాలయం, మక్కా మసీదు, పైఘా టోంబ్స్, చౌమల్లా ప్యాలేస్, పురానా హవేలి, బాసర సరస్వతి దేవాలయం లాంటి ప్రఖ్యాత చారిత్రాత్మక కట్టడాలు లేదా దర్శనీయ స్థలాలు ఉన్నాయి. తెలంగాణలో కన్వా, ఏటూర్నాగారం, పోచారం, ప్రాణహిత, కిన్నెరసాని, శివరాం, మంజీర వన్యప్రాణి అభయారణ్యాలు ఉన్నాయి. కసుగీయ్, మృగవాణి, మహావీర హరిణ వనస్థలి, కాసుబ్రాహ్మానందా రెడ్డి జాతీయ పార్కులకు తెలంగాణ నెలవుగా నిలుస్తున్నది.

02 జూన్ 2026న తెలంగాణ రాష్ట్రం 12వ అవతరణ వేడుకలను భవ్యంగా నిర్లహించుకుంటున్న వేళ రాష్ట్ర రాజధాని నుంచి గ్రామీణ పాఠశాల వరకు అన్ని ప్రదేశాలు/కార్యాలయాల్లో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, పౌర సమాజ ఉత్సవాలు, విద్యాలయాల్లో చర్చలు/సదస్సులు, బాణాసంచా వెలుగులు, అమరవీరులకు నివాళులు లాంటి ఉత్సవాలు నిర్వహిస్తారు. 02 జూన్ వేదికగా తెలంగాణ రాష్ట్ర సమగ్ర సుస్థిరాభివృద్ధికి బాటలు వేయడానికి ప్రణాళికలు చేయడం, అమలుకు పూనుకోవడం జరుగుతోంది.

# పాఠశాల పరిపాలన-నైపుణ్యాలు!

**జనసైన్యం సిటి**

మానేటి ప్రతాపరెడ్డి, గెజిటెడ్ హెడ్మాస్టర్ (రిటైర్డ్)



తెలంగాణ గెజిటెడ్ హెడ్మాస్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, పి.రాజభాను చంద్రప్రకాష్, జిల్లా శాఖ అధ్యక్షుడు పి.లక్ష్మణ్ రావు ఆహ్వానం మేరకు కరీంనగర్ ఆడిటోరియంలో నిర్వహించిన విద్యా సదస్సుకు ఒక వక్తగా హాజరయ్యాను. ఈ సదస్సులో నిర్వాహకులు నాకు అప్పగించిన అంశం: "స్కూల్ అడ్మినిస్ట్రేషన్ - మెళకువలు". సదస్సులో చివరి వక్తగా దాదాపు గంటన్నర పాటు హెడ్మాస్టర్లు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్స్‌ను ఉద్దేశించి ప్రసంగించాను. పాఠశాల పరిపాలనలో ఎదురయ్యే సవాళ్లు, వాటిని అధిగమించేందుకు అవసరమైన ముఖ్యమైన అంశాలను ఈ సందర్భంగా వారితో పంచుకున్నాను.

నా ప్రసంగంలోని ముఖ్య ముఖ్యాంశాలు:

1.ముందుచూపే ముఖ్యం (ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దాన్ క్యూర్): పాఠశాలలో ఏదైనా సమస్య వచ్చిన తర్వాత పరిష్కారం కోసం ఇబ్బందులు పడటం కంటే, సమస్య అస్సలు తలెత్తకుండా సమయస్ఫూర్తితో ముందే నివారించడం ఉత్తమమని వివరించాను.

2.సత్సంబంధాలే రక్షాకవచం: పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఉన్నతాధికారులతో హెడ్మాస్టర్ ఎల్లప్పుడూ సత్సంబంధాలు కలిగి ఉండాలి. అలా ఉన్నప్పుడు చాలా వరకు సమస్యలు రావు. ఒకవేళ ఊహించని విధంగా ఎక్కడి నుంచైనా ఇబ్బందులు ఎదురైనా, ఈ నలుగురి మద్దతు మనకు అండగా నిలుస్తుందని తెలిపాను.

3.కత్తిమీద సాము లాంటి బాధ్యత: హెడ్మాస్టర్ల విధులు ఎంతో బాధ్యతాయుతమైనవి, కత్తిమీద సాము లాంటివి. అందుకే నిరంతరం అప్రమత్తంగా (అలెర్ట్) ఉండాలి. ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా సమస్యలు చుట్టుముట్టే ప్రమాదం ఉందని హెచ్చరించాను.

4.సకాలంలో స్పందన (రైట్ రియాక్షన్ ఎట్ రైట్ టైం): పాఠశాలలో ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగినప్పుడు.. అసలు స్పందించకపోవడం (అండర్-రియాక్ట్) మితిమీరి స్పందించడం (ఓవర్-రియాక్ట్ ), లేదా సరైన సమయంలో స్పందించకపోవడం వల్లే సమస్యలు మరింత జటిలమవుతాయి.

5.వ్యక్తిగతంగా తీసుకోవద్దు: పాఠశాల సమస్యను కేవలం ఒక 'స్కూల్ సమస్య'గానే చూడాలి. అజాగ్రత్తగా వ్యవహరించి, దాన్ని వ్యక్తిగత ప్రతిష్టగా మార్చుకుని నెత్తిమీదికి తెచ్చుకోవద్దని హెడ్మాస్టర్లకు సూచించాను. సుమారు 130 నుంచి 150 మంది హెడ్మాస్టర్లు పాల్గొన్నారు. నా సెషన్ ముగిసేవరకు హెడ్మాస్టర్లు ఎంతో శ్రద్ధగా విన్నారు, అద్భుతంగా కో-ఆపరేట్ చేశారు. ఒక మంచి విద్యా సదస్సులో భాగస్వామినై, విద్యావేత్తలతో అనుభవాలను పంచుకోవడం వ్యక్తిగతంగా నాకు ఎంతో సంతోషాన్ని, తృప్తిని ఇచ్చింది. ఇంతటి ప్రతిష్టాత్మక విద్యా సదస్సుకు నన్ను వక్తగా ఆహ్వానించి, గౌరవించిన నిర్వాహక మిత్రులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు.

-

# జూన్ 2 - జనగర్జన ఫలం




కేసీఆర్
పిలుపు ప్రతి గుండెల్లో మంటలు రేపింది..!
తెలంగాణ సాధన పల్లె పల్లెకి విస్తరించింది..!
ఒక్కో అమరవీరుని కల ప్రజల జెండా అయి నిలిచింది..!
జై తెలంగాణ నినాదంతో ఢిల్లీ గద్దె కంపించింది..!
మిలియన్ మార్చ్ అడుగులతో ఢిల్లీ గోడలు కంపించాయి..!
ట్యాంక్‌బండ్ మీద కురిసిన త్యాగాల తుఫాను
అణచివేత గోడలను కూల్చివేశాయి..!
అమరవీరుల దీవెనలు ఈ రాష్ట్రానికి దీపం..!
ప్రతి శ్వాసలో వినిపిస్తుంది వారి గీతం।
ఉస్మానియా వీధుల్లో ఉరిమిన తెలంగాణ గర్జన నిద్రించిన
నేలపై నిప్పుల వర్షం కురిసింది..!
విద్యార్థి అరుపుల్లో విప్లవ నినాదం విని
ఢిల్లీ పీఠం కదలి వచ్చింది..!
పోరాటపు పొలిమేరల్లో పుట్టిన వెలుగు
మా తెలంగాణ..!
అణచివేత రాత్రిని చీల్చిన ఉదయం
మా తెలంగాణ..!
త్యాగధనుల ఆశయాలకు తలవంచి సాగుదాం
బంగారు తెలంగాణ నిర్మాణానికి చేతులు కలుపుదాం

తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు.
జై తెలంగాణ



మంజుల పత్తిపాటి

## కుమ్మర్ల ను బీసీ 'ఏ 'గ్రూపులో చేర్చి కుమ్మర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**జనసైన్యం సిటి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల బీసీ కులాలకు చేతివృత్తిధారుల ఆర్థిక వికాసం కోసం ఆయా కులాలకు కార్పొరేషన్స్ ఏర్పాటు చేసి వాటికి ఛైర్మెన్లను పాలకవర్గాన్ని నామినేట్ చేయడం హర్షణీయం. సామాజికంగా ఆర్థికంగా విద్య ఉద్యోగ ఉపాధి పరంగా వెనుకబడిన కుమ్మర కులాన్ని బీ సీ బి గ్రూప్ నుండి బీసీ ఏ గ్రూపులోకి చేర్చి సామాజిక న్యాయాన్ని చేకూర్చాలని అన్నారు.కుమ్మర సామాజిక వర్గ సమగ్ర వికాసం కోసం కుమ్మర్లకు కుమ్మర కార్పొరేషన్ ఏర్పాటు చేయక పోవడం శోచనీయం. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో కుమ్మర్లు వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహించి క్రియాశీలక పాత్ర పోషించినప్పటికీ తాము ఎదుర్కొంటున్న ఆర్థిక ఉపాధి ఉత్పత్తి తమ ఉత్పత్తుల కు మార్కెటింగ్ సమస్యలు నేటికి పరిష్కారం కాకపోవడం శోచనీయమని కొల్లూరి అనిల్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారాలోకి రావడానికి కుమ్మర కులస్తులు కృషి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఆకాంక్షలు నెరవేరిస్తుందనే ఆశతో ఉన్నారు. రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటనలోబాగంగా కుమ్మర వృత్తి దారుల సమస్యలు పరిష్కరిస్తుందన్న హామీ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీ హామీగానే మిగిలిపోయింది. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్య మంత్రి ఏనుముల రేవంతరెడ్డి రాష్ట్ర ప్రభుత్వం కుమ్మర్లకు ఉప్పల్ బగాయత్ లో ఇచ్చిన 3 ఎకరాల స్థలములో తెలంగాణ రాష్ట్ర కుమ్మర ఆత్మగౌరవ భవన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి కుమ్మర సామాజిక వర్గ సామాజిక ఆర్థిక విద్యా ఉపాధి ఉత్పత్తి సాంస్కృతిక వికాసానికి చేయూత నివ్వాలి.కుమ్మర శాలివాహన ఫైనాన్స్ ఫెడరేషన్ పునరుద్ధరించాలి.కుమ్మర కులస్తులకు కుమ్మర కార్పొరేషన్ ఏర్పాటుకు చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.ప్రభుత్వం జరిపిన సమగ్ర కుల సర్వే ప్రకారం రాష్ట్ర జనాభాలో దాదాపు 6 లక్షల జనాభా ఉన్న కుమ్మర కుల వృత్తిదారుల ఆర్థిక వికాసానికి ఉపాధి కల్పన యువతకు పనిలేక పేదరికం నిరుద్యోగం అకలి చావుల్లో కొట్టుమిట్టాడుతున్నారు.ప్రభుత్వం కుమ్మర్ల సమగ్రాభివృద్ధి కొరకు ప్రతి జిల్లా మండల కేంద్రాలలో కుమ్మర యువత కు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి .కుమ్మర కార్పొరేషన్ఏర్పాటుచేయాలి. కుమ్మర్లనుగ్రామదేవాలయాల్లో పూజారులుగా నియమించి హిందూ సంస్కృతి ధర్మాన్ని రక్షించాలి.కుమ్మర వృత్తిదారులకు ఉచిత మట్టి సేకరణ ఉచిత కలప సేకరణ కుమ్మర వృత్తి ఉత్పత్తులను విక్రయించు కోవడానికి మున్సిపల్ గ్రామపంచాయతిలో కాంప్లెక్సుల్లో స్థలము కేటాయింపు కొరకు జారీ చేసిన జి వోలను(+tూ) గ్రామ మండల జిల్లా స్థాయిలో అమలయ్యేట్లు ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.కుమ్మర శాలివాహన ఫైనాన్స్ ఫెడరేషన్ ను పునరుద్ధరించి ఫెడరేషన్ కు చైర్మెన్ పాలక వర్గాన్ని నియమించి 500 కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించి కుమ్మర వృత్తిదారులను ఆదుకోవాలి.50 సం" రాల వయసు దాటిన కుమ్మర కుల వృత్తిదారుల పెన్షన్ పథకం ప్రమాద బీమా పథకాలు వర్తింప.చేసికుమ్మర.కుల.వృత్తిదారుల జీవన ప్రమాణాలు పెంచే చర్యలు చేపట్టి కుమ్మర్ల జీవితాలలో ఆర్థిక.వెలుగులు నింపాలని తెలంగాణ కుమ్మర సంఘం 880/2014 రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి కొల్లూరి అనిల్ కుమార్ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంతరెడ్డి కి ఒక విజ్ఞప్తి చేశారు.

## విశ్రాంత ప్రిన్సిపల్ సదాశివ శర్మ కు "ఆచార్య రత్న" పురస్కారం.



జనసైన్యం సిటి

ప్రతి ఏటా విద్యారంగానికి ఉత్తమ సేవలందించి,విశేష కృషి చేసే వారికి అందించే "ఆచార్య రత్న" పురస్కారం.ఈ విద్యా సంవత్సరానికి విశ్రాంత ప్రిన్సిపల్ సదాశివ శర్మకు లభించింది.ఆదివారం నెల్లూరు లో జరిగిన అఖిల భారత బ్రాహ్మణ ఘోష సభలో అఖిల భారత బ్రాహ్మణ ఐక్య వేదిక జాతీయ అధ్యక్షుడు అవధానం సాయి కుమార్ చేతుల మీదుగా శర్మ ఈ పురస్కారాన్ని అందుకున్నారు.శర్మ విద్యా రంగానికి అందించిన విశేష సేవలకు , విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దినందుకు గాను గౌరవ పురస్కారాన్ని ప్రదానం చేస్తున్నట్లు సాయికుమార్ తెలిపారు.ఈ సందర్భంగా శర్మ కు పలువురు విద్యావేత్తలు,మేధావులు అభినందనలు తెలియజేశారు.

# సెక్స్ వర్కర్లకు కనీస మానవ హక్కులు వర్తించవా !

**డాక్టర్ : బుర్ర మధుసూదన్ రెడ్డి**

**(02 జూన్ "అంతర్జాతీయ సెక్స్ వర్కర్స్ దినం" సందర్భంగా)**



సెక్స్ వర్కర్స్ లేదా వ్యభిచార వృత్తి చేసే అభాగ్య మహిళలను నీచంగా, అత్యంత చులకనగా చూస్తున్నది నేటి పౌర సమాజం. సెక్స్ వర్కర్లకు కనీస గౌరవం, మర్యాద, భద్రత, మానవ హక్కులు లేని సమాజంలో మనం ఉన్నాం. రెండు పూటల తినడానికి పడుపు వృత్తి ఊబిలోకి లాగేయపడుతున్నారు నిరుపేద మహిళలు. వేశ్య వాటికలు విటులకు మాత్రమే శారీరక సుఖాలను అందించే కేంద్రాలు. పువ్వును నలిపేస్తూ రాక్షస ఆనందాన్ని పొందే మృగాళ్లు ఉన్న సమాజంలో వ్యభిచారం కొనసాగుతూనే ఉంటుంది. తమను తాము పోషించుకోవడానికి వేరే మార్గాలు లేకపోవటంతో పడుపు వృత్తి ఊబిలో చిక్కిన వారే అధికంగా ఉన్నారు. విడాకులు తీసుకున్న మహిళలు, సమాజ ఆదరణ కోల్పోయిన వారు, కుటుంబాల నుంచి వెలి వేయబడిన మహిళలు, బలవంతంగా ఈ వృత్తిలోకి లాగబడిన మహిళలు లేదా కౌమార యువతులు వ్యభిచారమే ఒక వృత్తిగా ఒళ్లును అమ్ముకొని, అయిష్టంగా, మరో మార్గం లేక వ్యభిచార వృత్తిలో కొనసాగుతున్నారు. సెక్స్ వర్కర్ల వృత్తి వల్ల హెచ్ఐవి-ఏయిడ్స్‌తో పాటు ఇతర సుఖ వ్యాధులు విస్తరిస్తున్నాయి.

**సెక్స్ వర్కర్స్ హక్కుల పోరాటానికి 50 ఏండ్లు:**

ప్రపంచ చరిత్రలో సెక్స్ వర్కర్స్ హక్కుల పోరాటానికి 51 ఏండ్లు నిండాయి. 02 జూన్ 1975న ఫ్రాన్స్‌లోని లయాన్ ప్రాంత సెయింట్-నిజియర్ చర్చ్ వద్ద సెక్స్ వర్కర్లు ఏకమై తమ భద్రత, గౌరవం, మర్యాద, శ్రామిక హక్కులు, కనీస మానవ హక్కుల కోసం 8-రోజుల పాటు ఆందోళన చేపట్టడం కారణంగా వేశ్యల సమస్యల పట్ల ప్రపంచ దేశాలు ఆలోచించడం ప్రారంభించాయి. ఈ సంఘటనను గుర్తుగా ప్రతి ఏట 02 జూన్‌న "అంతర్జాతీయ సెక్స్ వర్కర్స్ దినం(ఇంటర్నేషనల్ సెక్స్ వర్కర్స్ డే)" పాటించుట ఆనవాయితీగా మారింది. సెక్స్ వర్కర్లు కూడా సామాన్య మనుషులే అని, బతకడం కోసం అయిష్టంగా పడుపు వృత్తిలోకి దిగాల్సి వచ్చిందని, వారికి కూడా మానవ హక్కులు ఉంటాయని గమనించాలి. వేశ్యల పట్ల నీచమైన భావనలు, ఆ వృత్తి పట్ల అసహ్యకర ఆలోచనలను కలిగి ఉన్న పౌర సమాజం, ఆ వృత్తిలో నలుగుతున్న మహిళల పట్ల కనీస గౌరవం చూపించడం, వారికి అవగాహన కల్పించడం, వారి ఆరోగ్యానికి రక్షణ గొడుగులు పట్టడం, వారి పిల్లలకు కనీస అవసరాలు తీర్చడం నిరంతరం కొనసాగాలి.

**భారత్‌లో భారీ లైంగిక వాణిజ్య పరిశ్రమ:**

భారత దేశంలో షరతులతో కూడిన పరిమిత స్థాయి వ్యభిచారం చట్టబద్ధమైనదే అయినప్పటికీ వేశ్యా గృహాలు కోరడం, వాటిని స్వంతం చేసుకోవడం, నిర్వహించడం, హోటల్‌లో వ్యభిచారం, పిల్లల వ్యభిచారం, పింపింగ్, పాండరింగ్, క్రాలింగ్ లాంటివి మాత్రం చట్టవిరుద్ధం. 2016 వివరాల ప్రకారం, భారత్‌లో దాదాపు 6,57,829 మంది వేశ్యలు ఉన్నారని, వీరిలో 35 శాతం వరకు 18 ఏండ్ల లోపు యువతులు ఉండవచ్చని అంచనా. ఇతర అనధికారిక అంచనాల ప్రకారం, మరో 3 మిలియన్ల మంది సెక్స్ వర్కర్లు ఉన్నారని తెలుస్తున్నది. 1997 నుంచి 2004 మధ్యలో వేశ్యల సంఖ్య 50 శాతం పెరిగినట్లు తెలుస్తున్నది. ప్రపంచంలోనే అతి పెద్ద వాణిజ్య లైంగిక పరిశ్రమగా పరగణించబడుతూ బిలియన్ డాలర్ల విలువైనదిగా గుర్తించబడుతున్నది. ఇది సెక్స్ టూరిజంలో కూడా అమితంగా ఆకర్షిస్తున్నది. భారత్‌లో వ్యభిచారం వివిధ రూపాల్లో వ్యక్తం అవుతున్నది. వేశ్యా గృహాలు, వీధుల్లో నిలబడి విటులను ఆకర్షించే వ్యభిచారాలు, టెలీఫోన్ ద్వారా అపాయింట్‌మెంట్ ఇచ్చే కాల్ గర్ల్స్, వినోదం కోసం అందుబాటులో ఉండే ఎస్కార్ట్ ఏజెన్సీలు, ప్రైవేట్ నివాసాలు, మసాజ్ - స్పా పార్లర్లు, హోటళ్లు, నైట్ క్లబ్బులు, బార్లు, వర్చువల్/సైబర్/ఫోన్ సెక్స్ సేవలు, నృత్యకారుల రూపంలో దేవదాసీలు, లైంగిక అక్రమ రవాణా, తవైఫ్ సంస్కృతులు లాంటి రూపాల్లో వ్యభిచార వృత్తి కొనసాగుతున్నది. భారత్‌లోని సోనాగాచి - కోల్‌కతా, కామాతిపురా - ముంబై, బుధ్వర్‌పేట్ - పూణె, ముజఫర్‌పూర్, వారణాసి, న్యూఢిల్లీ, నాగ్‌పూర్, గ్వాలియర్, ప్రయాగ్‌రాజ్ లాంటి జిల్లాల్లో రెడ్-లైట్ ఏరియాలు పెద్ద ఎత్తున ఉన్నాయి.

వ్యభిచార వృత్తిని ప్రభుత్వాలు క్రమంగా తగ్గించడానికి కృషి జరగాలని, పడుపు వృత్తి ఎన్నటికీ సమాజ గౌరవాన్ని పొందలేదని, కనీసం వారి తర్వాత తరం అయినా సన్మార్గంలో నడవడానికి తగు చేయూతను అందించాలని కోరుకుందాం, సెక్స్ వర్కర్లు లేని సమాజాన్ని నిర్మిద్దాం.

# కాళేశ్వరంలో సరస్వతి అంత్య పుష్కర స్నానం

**జనసైన్యం సిటి**



సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామితో కలిసి పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ కాళేశ్వరంలోని త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం ఆచరించారు. అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయానికి చేరుకున్న మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ వంశీకృష్ణ గారికి ఆలయ అధికారులు పూర్ణకుంభంతో పాటు భాజా భజంత్రీల నడుమ ఘన స్వాగతం పలికారు. ఆలయ ఈఓ, వేద పండితులు ఆశీర్వచనాలు అందించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, "కాళేశ్వరం తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీక. సరస్వతి అంత్య పుష్కరాలు భక్తులకు పవిత్రమైన అవకాశం. రాష్ట్ర ప్రభుత్వం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసింది" అని తెలిపారు.పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, "కాళేశ్వర ముక్తేశ్వర స్వామివారి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాం. ఈ పుష్కరాలు రాష్ట్ర ఆధ్యాత్మిక వైభవాన్ని మరింత పెంచుతున్నాయి. భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని పేర్కొన్నారు. పుష్కరాల సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఉత్తరాఖండ్ లో జరిగే ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ మేయర్స్ సమావేశానికి కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ కు ఆహ్వానం

**జనసైన్యం సిటి**

ఉత్తరాఖండ్ రాష్ట్రంలో జరిగే ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ మేయర్స్ 117 వ సమావేశాల్లో గౌరవ అతిథిగా పాల్గొనాల్సిందిగా కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ కు ఋషికేష్ నగరపాలక సంస్థ ఆహ్వానం పలికింది. ఈ మేరకు సోమవారం రోజున ఋషికేష్ నగరపాలక సంస్థ నుండి మేయర్ కోలగాని శ్రీనివాస్ కు ఆహ్వాన పత్రికను పంపించారు. జూన్ 3, 4 తేదీల్లో ఋషికేశ్ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ మేయర్స్ అధ్యక్షురాలు రేణు బాల గుప్తా అధ్యక్షతన నిర్వహించనున్న సమావేశాలకు ముఖ్యఅతిథిగా ఉత్తరాఖండ్ ముఖ్య మంత్రి పుష్కర్ సింగ్ ధామి తో పాటు పలువురు క్యాబినెట్ మంత్రులు, రాజ్యసభ, లోక్ సభ సభ్యులు హాజరుకానున్నారు. ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ మేయర్స్ కార్యదర్శి , ఆహ్వాన కర్త మనోజ్ గుప్తా, సహ ఆహ్వాన కర్త , ఋషి కేష్ నగరపాలక సంస్థ మేయర్ రణజాయ్ పాన్వర్ ల ఆహ్వానం మేరకు మేయర్ కోలగాని శ్రీనివాస్ సమావేశాల్లో పాల్గొననున్నారు. ప్రధానంగాఈ సమావేశాల్లో దేశంలోని వివిధ రాష్ట్రాల మేయర్లు పాల్గొని పట్టణాభివృద్ధి, నగర పాలన, ప్రజా సేవల మెరుగుదల, స్మార్ట్ సిటీ కార్యక్రమాలు తదితర అంశాలపై చర్చించనున్నారు.



# కరీంనగర్ జిల్లా ప్రజలకు శుభవార్త






బ్యాడ్మింటన్ . టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు రంగంలో ఆసక్తిగలవారికి గంటకు 300 రూపాయల చొప్పున కోర్టును, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు ఆటకు ఇవ్వబడును. ముందస్తు బుకింగ్ చేసుకున్న వారికి ఇవ్వబడును బుకింగ్ చేసుకోవాల్సిన

**ఫోన్ నెంబర్**

**9246966660**

## ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు







మన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .క్యారం బోర్డు. చెస్. వంటి క్రీడలను ఇప్పుడు మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇవ్వబడును. నిపుణులైన కోచులచే బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు వంటి క్రీడలలో శిక్షణ ఇవ్వబడును.కరీంనగర్ జిల్లా లోని విద్యార్థినీ విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు నిపుణులైన కోచునులచే శిక్షణ ఇవ్వబడును.

**ఆట వేళలు**

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు

ఇండోర్ స్టేడియం క్రీడాకారుల కోసం తెరిచి ఉంచబడును. కావున ఆసక్తిగల క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం మరియు ఆట ఆడుకునే అందుకోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.9246966660








జనచిత్రం









కారం శ్యామ్‌కు జన్మదిన శుభాకాంక్షలు

# సామూహిక వివాహాల్లో పెళ్లి చేసుకున్న ఎమ్మెల్యే



**జనసైన్యం సిటి**
ఇతనో ఎమ్మెల్యే..!!ఆడంబరాలకు పోకుండా... సామూహిక వివాహాల్లో పెళ్లి చేసుకున్న ఎమ్మెల్యే!ఈ రోజుల్లో సామాన్యులే పెళ్లిళ్లను కోట్లు ఖర్చు పెట్టి గ్రాండ్‌గా చేసుకోవాలని ఆరాటపడుతుంటే.. ఒక ఎమ్మెల్యే మాత్రం అందరిలా కాకుండా ఎంతో నిరాడంబరంగా పెళ్లి చేసుకొని అందరికీ ఆదర్శంగా నిలిచారు!ఛత్తీస్‌గఢ్‌లోని బెమెతారా నియోజకవర్గంలో ఆదివారం ప్రభుత్వం తరపున 'ముఖ్యమంత్రి కన్యా వివాహ యోజన' కింద సామూహిక వివాహాలు జరిగాయి. అదే వేదికపై మరో 20 జంటలతో పాటు ఆ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే దీపేశ్ సాహు, తరుణా సాహును వివాహం చేసుకున్నారు.ఇంకో విశేషం ఏంటంటే... పెళ్లికి ముందు వరుడైన ఎమ్మెల్యేను ఆ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అరుణ్ సావో స్వయంగా సాంప్రదాయ పద్ధతిలో ఎడ్లబండిపై ఊరేగిస్తూ పెళ్లి మండపానికి తీసుకువచ్చారు.

రాజకీయ నాయకులు అంటేనే హంగూ ఆర్భాటాలు, కోట్లతో హడావుడి అనుకునే రోజులివి. కానీ, ఒక ప్రజాప్రతినిధి అయ్యుండి కూడా, పేద కుటుంబాల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకంలో సామాన్యులతో కలిసి పీటలపై కూర్చోవడం నిజంగా గొప్ప విషయం. పదవులు ఉన్నా, పైసలు ఉన్నా నిరాడంబరంగా బతకడం కంటే పెద్ద సంస్కారం ఏముంటుంది?ఈ పెళ్లికి హాజరైన ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ ఎమ్మెల్యే నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా అభినందించారు. నిజమైన లీడర్ అంటే జనాల్లో ఒకడిగా ఉండటమే అని నిరూపించిన ఎమ్మెల్యే దీపేశ్ సాహు దంపతులకు శుభాకాంక్షలు!

# మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల బోధనేతర సిబ్బందిని యథావిధిగా కొనసాగించాలి




**జనసైన్యం సిటి**
మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలల్లో గత తొమ్మిది సంవత్సరాలుగా పనిచేస్తున్న బోధనేతర సిబ్బందిని (వాచ్‌మెన్, స్వీపర్, స్కావెంజర్) ల ను యథావిధిగా ఉద్యోగాల్లో కొనసాగించాలని కోరుతూ కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట తెలంగాణా ఎంజెపి నాన్ టీచింగ్ స్టాఫ్ ఌ వర్కర్స్ సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. శివ శంకర్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో గత తొమ్మిది సంవత్సరాలుగా ఎలాంటి లీవులు, కనీస విశ్రాంతి లేకుండా, అతి తక్కువ వేతనాలతో ప్రతిరోజూ 12 గంటలకు పైగా అంకితభావంతో విధులు నిర్వహిస్తున్నామని తమకు కనీస వేతనం మరియు ఈఎస్ఐ, పిఎఫ్ వంటి సౌకర్యాలు లేవని పేర్కొన్నారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికుల వేతనాలను పెంచుతామని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రకటించారని ఈ క్రమంలో దానికి భిన్నంగా బిసి గురుకుల సొసైటీ ఆధ్వర్యంలో నూతన నియామకాల కోసం టెండర్ నోటిఫికేషన్ విడుదల చేయడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.దీని వల్ల సంస్థను నమ్ముకొని అందులో పని చేస్తున్న 300 కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొందని అన్నారు. తక్షణమే టెండర్ ను రద్దుచేసి యథావిధిగా తమను కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నవీన్, రాజు, లావణ్య, స్వప్న, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్

**జనసైన్యం సిటి**
కిసాన్ నగర్ 29 వ డివిజన్ లో సిసి రోడ్డు పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.సుడా రెండేళ్ల ప్రగతి పక్షోత్సవాలలో భాగంగా స్థానిక ప్రజల కోరిక మేరకు 15 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టామని నరేందర్ రెడ్డి అన్నారు.అంతర్గత రోడ్లు గుంతలమై ప్రజలు ఇబ్బందిపడుతున్న రోడ్లను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని అభివృద్ధి చేస్తున్నామని ఈ రెండేళ్లలో అనేక రోడ్లను అభివృద్ధి చేశామని రాబోయే రోజుల్లో ఇంకా అవసరమైన చోట తప్పకుండా అభివృద్ధి పనులు చేపడుతామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఏఈ సతీష్,సోమిడి వేణు ప్రసాద్, కాంపెల్లి కీర్తి కుమార్,కుర్ర పోచయ్య, తోట అంజయ్య,మంద మహేష్ ,మేరాజ్, అశోక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.





అభిలాష్ పటేల్ కు జన్మదిన శుభాకాంక్షలు

## రేకుర్తి హనుమాన్ నగర్‌లో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ



జనసైన్యం సిటి

కరీంనగర్ 19వ డివిజన్ రేకుర్తి హనుమాన్ నగర్‌లో రూ. 10 లక్షలతో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ. కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 19వ డివిజన్,రేకుర్తి హనుమాన్ నగర్ (రోడ్ నెంబర్ 11)లో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఘనంగా భూమిపూజ నిర్వహించారు. మున్సిపల్ సాధారణ నిధుల నుండి రూ. 10 లక్షల వ్యయంతో ఈ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టనున్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమానికి కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ శ్రీ కొలగాని శ్రీనివాస్ మరియు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కరీంనగర్ నగరపాలక సం
స్థ డిప్యూటీ మేయర్ మరియు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథులుగా హాజరై, భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుధాగోని మాధవి-కృష్ణ గౌడ్ గారు (19వ డివిజన్ కార్పొరేటర్),మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులు, హనుమాన్ నగర్ రోడ్ నెంబర్ 11 కాలనీ వాసులు మరియు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఖబర్దార్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రేవంత్ భజన బందు చేసి వాస్తవంలోకిరా !

ఎస్సీ,ఎస్టీ, డిసిమైనార్టీ జేపసి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి కొంకటి శేఖర్




జనసైన్యం సిటి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రకటించిన జీవో నెంబర్ 17 ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ నేడు సిరిసిల్ల పట్టణంలోని ప్రెస్ క్లబ్లో సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కాంట్రాక్టర్స్ జేఏసీ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ కొంకటిశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రుల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన సరుకులను విద్యను వసతులను అందే విధంగా తయారు చేస్తే నేడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్టు అంటేనే కొన్ని వర్గాల చేతిలో గుత్తాధిపత్యం అనే విధంగా వ్యవహరిస్తూ జీవో నెంబర్ 17 తెచ్చి బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాల్లో ఎదుగుతున్న వ్యక్తులను చూసి ఓర్వలేక పోతుందని కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పురుగుల అన్నం, నీళ్ల చారు అనే నానుడినీ కొనసాగించే విధంగా రేవంత్ రెడ్డి ప్రవర్తిస్తుంటే అందుకు వంద పాడే విధంగా రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్ గారు భజన చేస్తున్నారని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతాయుతంగా రాజ్యాంగబద్ధంగా అన్ని వర్గాలకు ఉపయోగపడేందుకు వ్యవహరించాలని ఈ సందర్భంగా సూచించడం జరిగింది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక దాదాపు 130మంది గురుకుల విద్యార్థులు చనిపోయారు అనేక మంది ఫుడ్ పైజన్ గురి అవుతున్నారు ఒక్క రోజు కూడా ముఖ్యమంత్రి అయినా తాను రాష్ట్ర మంత్రిగా మీరు స్పశీధించిన దాఖలు లేవు సిగ్గు ఉండాలి కొంచెం ఆయన మీకు ఇప్పటికైనా కళ్ళు తెరిచి ఈ వర్గాల ప్రయోజనం కోసం ఆలోచించమని లేని పక్షంలో ప్రభుత్వం మెడలవంచైనా జీవో నెంబర్ 17 రద్దు చేసే వరకు క్షేత్రస్థాయిలో ఉద్యమాల్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్, గోపాల్రావుపల్లి సర్పంచ్ గుండు ప్రేమ్ కుమార్, ఉప సర్పంచ్ పొన్నాల నర్సింలు చిన్న లింగాపూర్ మాజీ ఎంపీటీసీ శాగ దేవేందర్, నాయకులు లింగంపల్లి మధూకర్ బుర్ర పూర్ణ చందర్ గౌడ్ తధితరులు పాల్గొన్నారు.

## విధినిర్వహణలో బదిలీలు తప్పనిసరి



జనసైన్యం సిటి

విధినిర్వహణలో బదిలీలు తప్పనిసరని ఇబ్రహింపట్నం ఎంపిడివో సిహెచ్ గణేష్ అన్నారు. సోమవారం ఇబ్రహింపట్నం మండల కేంద్రం లోని మండపరిషత్ కార్యలయం లోఇటీవల సాదరణ బదిలలో బదిలీ అయిన నిరోషా , సరిత, గుడురు శ్రీకాంత్ , మనోజ్ ,రమేష్ లను శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మండలం వారు అందించిన సేవలను పలువురు కొనియాడారు. ఈకార్యక్రమంలో ఎంపిఓ రామకృష్ణ రాజు,పంచాయతీ కార్యదర్శులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాలల్లో ఏకాగ్రత పెంపునకు ధ్యానం అవసరం



జనసైన్యం సిటి

బాలల్లో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెంపొందించడంలో ధ్యానం కీలక పాత్ర పోషిస్తుందని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ అన్నారు. హుజూరాబాద్ పట్టణంలోని ఆర్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో పిరమిడ్ ధ్యాన సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల ధ్యాన, సాంస్కృతిక ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.పిరమిడ్ ధ్యాన సొసైటీ బోధకుడు చింత అనిల్ కుమార్ ఆధ్వర్యంలో గత కొన్ని నెలలుగా నిర్వహిస్తున్న ధ్యాన కార్యక్రమాలు అనేక మందికి మానసిక ప్రశాంతత, శారీరక ఉల్లాసాన్ని కలిగిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. పిల్లల సమగ్ర వికాసానికి ధ్యానం ఎంతగానో దోహదపడుతుందని, చిన్న వయస్సు నుంచే ధ్యానం అలవాటు చేస్తే వారి భవిష్యత్తు మరింత మెరుగ్గా ఉంటుందన్నారు. తల్లిదండ్రులు పిల్లల్లో మంచి ఆలోచనలు, క్రమశిక్షణ పెంపొందించే దిశగా ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.ఈ సందర్భంగా పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. బాలల శారీరక, మానసిక వికాసానికి తోడ్పడేలా నాట్య శిక్షణ అందిస్తున్న డాన్స్ మాస్టర్ చిదురాల రాజేష్ సేవలను పలువురు అభినందించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో క్యాస రవీందర్, కౌన్సిలర్ బొడ్డు మొగిలయ్య, సందేల వెంకన్న, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రంజిత్ రెడ్డి, వేల్పుల రత్నం, పోగు సమ్మయ్యతో పాటు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సస్టైనబుల్ క్యాంపస్ ఇంపాక్ట్ సమ్మిట్ ,అవార్డ్స్‌లో ఎస్.ఆర్.ఆర్. కళాశాలకు గోల్డ్ అవార్డు



జనసైన్యం సిటి

హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో నిర్వహించిన భారత్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రామ్ - సస్టైనబుల్ క్యాంపస్ ఇంపాక్ట్ సమ్మిట్ & అవార్డ్స్-2026 కార్యక్రమంలో శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల (అటానమస్), కరీంనగర్ ప్రతిష్టాత్మక గోల్డ్ సస్టైనబుల్ క్యాంపస్ అవార్డుకు ఎంపికైంది. ఈ అవార్డును కళాశాల తరఫున వృక్షశాస్త్ర విభాగాధిపతి మరియు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ (COE) ప్రొఫెసర్ తిరుకోవెల శ్రీనివాస్ స్వీకరించారు. కళాశాలలో పర్యావరణ పరిరక్షణ, హరితహారం, సీడ్ బాల్ ఉద్యమం, జీవవైవిధ్య పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణ, నీటి సంరక్షణ, పచ్చదనం అభివృద్ధి వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం వల్ల ఈ జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫ్రూట్ గార్డెన్, రోజ్ గార్డెన్, వెజిటేబుల్ గార్డెన్, మెడిసినల్ ప్లాంట్ గార్డెన్ కళాశాలకు ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చాయి. ఈ తోటలు విద్యార్థులకు ప్రాయోగిక విజ్ఞానాన్ని అందించడంతో పాటు జీవవైవిధ్య పరిరక్షణ, పర్యావరణ చైతన్యం మరియు ఔషధ మొక్కల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తున్నాయి. అంతేకాకుండా కళాశాల ప్రాంగణంలో చేపట్టిన పర్యావరణ హిత కార్యక్రమాలు సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు దోహదపడుతున్నాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ మాట్లాడుతూ, "జాతీయ స్థాయిలో లభించిన ఈ గోల్డ్ విన్నర్ అవార్డు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది సమిష్టి కృషికి నిదర్శనం. వృక్షశాస్త్ర విభాగం నిర్వహిస్తున్న ఫ్రూట్ గార్డెన్, బటర్‌ఫ్లై గార్డెన్, మెడిసినల్ ప్లాంట్ గార్డెన్‌తో పాటు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు కళాశాలకు విశిష్ట గుర్తింపును తెచ్చిపెట్టాయి. ఈ అవార్డు మా కళాశాలకు దక్కిన గొప్ప గౌరవం" అని పేర్కొన్నారు.

భవిష్యత్తులో మరిన్ని పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు చేపట్టి కళాశాలను దేశంలోనే ఆదర్శ సుస్థిర హరిత క్యాంపస్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది ప్రొఫెసర్ తిరుకోవెల శ్రీనివాస్ గారిని అభినందించి తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వృక్షశాస్త్ర శాస్త్ర విభాగాధిపతి తో పాటు సహాయాచార్యులు డాక్టర్ పడాల తిరుపతి, డాక్టర్ రౌతు రాధాకృష్ణ, డాక్టర్ తాహెర్ హుస్సేన్, డాక్టర్ బుంగ తిరుపతి, శ్రీమతి కళాజ్యోతి, శ్రీ తాజాద్దీన్, శ్రీమతి స్వరూప రాణి తో పాటు పీ.జీ విద్యార్థులు మానస, గంగోత్రి, కావ్య మరియు రుచిత పాల్గొన్నారు.వీరిని ని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కల్వకుంట రామకృష్ణ, కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీ నితిన్ పాఠక్ మరియు శ్రీ తాళ్లపల్లి రాజయ్య, హరిత యజ్ఞ సమన్వయకర్త డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ తిరు కోవెల శ్రీనివాస్ వివిధ విభాగాల అధిపతులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, అధ్యాపకులు అభినందించారు.

# అంగడి సరుకు



బుక్కెడు బువ్వ కోసం..
ఆమె అగ్గువ అంగడి సరుకై..
అతివ దేహమే వ్యాపార వస్తువై..
మనసును నిత్యం చంపుకొని..
పడుపు వృత్తి పద్మవ్యూహంలో..
కామాంధుల కబంధ హస్తాల్లో చిక్కి..
మృగాళ్లకు శరీరాన్ని అర్పిస్తోంది !
నాలుగు గోడల బందీఖానాలో..
చీకట్లో నిశ్శబ్ద రోదనల నడుమ..
కండలు బలిసిన క్రూరుల చేతుల్లో..
మాంసపు ముద్దగా నలిగిపోతూ..
నిత్యం పువ్వులా వాడిపోతూ..
కష్టనష్టాల కడలిలో ఎదురీదుతూ..
కన్నీళ్లను మదిలో దాచుకుంటోంది !

లేని నవ్వును తెచ్చి పెట్టుకొని..
రెండు పూటల కూడు, గుడ్డ కోసం..
పలుమార్లు పరుపులా మారిపోతూ..
జీవచ్ఛవంలా వేశ్య వాటికల్లో..
ప్రతి క్షణం చస్తూ.. లేస్తూ.. అర్పిస్తూ..
పడుపు వృత్తిలో చిక్కిశల్యమవుతోంది !
విటుల వికృత రాక్షస చేష్టలకు..
తన దేహాన్ని క్రీడా మైదానంగా మార్చిన..
ఆమెకు ఇల్లు..తన వాళ్ల ఆనవాళ్లు లేని..
బజారులో నిలబడి బ్రతిమిలాడుతూ..
ఆకలి కేకలతో ఆహ్వానం పలుకుతూ..
తన ఉనికినే కోల్పోయింది అంగడి బొమ్మ
నాటి ఇంటి కూతురు..నేటి నిస్సహాయ స్త్రీ !

మధుపాళీ

## సీఎం క్యాంప్ కార్యాలయ ముట్టడికి వెళ్తుండగా మాజీ సర్పంచులను అడ్డుకున్న పోలీసులు




**జనసైన్యం సిటి**

గ్రామ పంచాయతీలకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని సీఎం క్యాంప్ కార్యాలయం ముట్టడి కార్యక్రమానికి బయలుదేరిన మాజీ సర్పంచులను ఆదివారం పోలీసులు బెజ్జంకి పోలీస్ స్టేషన్ వద్ద అడ్డుకున్నారు.మాజీ సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు సంజీవరెడ్డి ఆధ్వర్యంలో మాజీ సర్పంచులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామాభివృద్ధి పనులు పూర్తి చేసి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వం బిల్లులు విడుదల చేయకపోవడంతో మాజీ సర్పంచులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే పెండింగ్ బిల్లులను విడుదల చేసి మాజీ సర్పంచులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు శ్రీనివాస్ గౌడ్, మొండయ్య, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్, స్వామి, నరేష్, మల్లేశం, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## జనసేన సభను విజయవంతం చేయండి

### జనసేన నేత కాస రాజు

**జనసైన్యం సిటి**

ఈనెల రెండవ తేదీన జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ అధ్యక్షతన జరగనున్న తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ నీ విజయవంతం చేయవలసిందిగా జనసేన పార్టీ కార్యకర్తలకు పవన్ కళ్యాణ్ అభిమానులకు కరీంనగర్ జనసేన పార్టీ నాయకులు కాసరాజు పిలుపునిచ్చారు . ఈ సందర్భంగా కాస రాజు మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జనసేన సాధక్ సమ్మేళనం కార్యక్రమాన్ని జూన్ రెండవ తేదీన హైదరాబాదులో నిర్వహించబోతున్నారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులకి దిశా నిర్దేశం చేసి పార్టీని మరింత బలోపేతం చేసి తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీని పటిష్టంగా చేయడానికి సూచనలు చేయనున్నట్లు తెలిపారు తెలంగాణలో ఉన్నటువంటి సమస్యలని ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలని ఎండగడుతూ ప్రజలకి అండదండలుగా నిలవాలని వీటిపై నాయకులకు దిశా నిర్దేశం చేయనున్నారు ఈ కార్యక్రమాన్ని పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.



# లైబ్రరీ సైన్స్ లో ఓపెన్ రిఫైన్ ఇన్‌స్టాలేషన్, సెట్టింగుల అమరిక



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్

బ్రౌజర్‌లో లోకల్ సర్వర్ రూపంలో తెరుచుకుంటుంది.
ఇది పూర్తిగా వెబ్ ఆధారిత ఇంటర్‌ఫేస్‌ను ఉపయోగిస్తుంది. కానీ డేటా మొత్తం వినియోగదారుడి కంప్యూటర్‌లోనే ఉంటుంది. అందువల్ల గోప్యత పరంగా ఇది చాలా భద్రమైనది. ఇంటర్నెట్ కనెక్షన్ లేకున్నా కూడా దీనిని ఉపయోగించవచ్చు.
ఓపెన్ రిఫైన్‌లో సిఎస్‌వి, ఎక్సెల్, జేసన్, ఎక్స్‌ఎంఎల్ వంటి అనేక ఫార్మాట్లలో డేటాను దిగుమతి చేసుకోవచ్చు. ఒకసారి డేటా లోడ్ సమాచారం వికీడేటా నుంచి తీసుకొని లైబ్రరీ రికార్డులకు జోడించవచ్చు. దీనిని "డేటా రీకన్సిలియేషన్" అంటారు.
పరిశోధన డేటా నిర్వహణలో కూడా ఓపెన్ రిఫైన్ విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. పెద్ద పరిమాణంలో ఉన్న పరిశోధన డేటాను శుభ్రపరచడం, విశ్లేషణకు సిద్ధం చేయడం, తప్పులను గుర్తించడం వంటి పనులు వేగంగా చేయవచ్చు.
భారతదేశంలో కూడా డిజిటల్ లైబ్రరీల అభివృద్ధితో ఓపెన్ రిఫైన్ వినియోగం



డిజిటల్ సమాచార యుగంలో డేటా నిర్వహణ అత్యంత కీలకమైన అంశంగా మారింది. ముఖ్యంగా లైబ్రరీలు, పరిశోధనా సంస్థలు, విశ్వవిద్యాలయాలు, డిజిటల్ ఆర్కైవ్ కేంద్రాలు ప్రతిరోజూ వేలాది డేటా రికార్డులతో పని చేస్తున్నాయి. ఈ డేటాలో తప్పులు, డూప్లికేట్ రికార్డులు, అసంపూర్ణ సమాచారం, వేర్వేరు ఫార్మాట్లు ఉండటం సాధారణం. అలాంటి సమస్యలను పరిష్కరించడానికి ఉపయోగించే శక్తివంతమైన ఓపెన్ సోర్స్ సాధనం "ఓపెన్ రిఫైన్".
ఓపెన్ రిఫైన్‌ను గతంలో "గూగుల్ రిఫైన్" అని పిలిచేవారు. తర్వాత ఇది ఓపెన్ సోర్స్ ప్రాజెక్టుగా మారి "ఓపెన్ రిఫైన్"గా అభివృద్ధి చెందింది. ఇది ముఖ్యంగా డేటా క్లీనింగ్, డేటా ట్రాన్స్‌ఫర్మేషన్, డేటా రీకన్సిలియేషన్ వంటి పనులకు ఉపయోగపడుతుంది. లైబ్రరీ సైన్స్‌లో ఇది అత్యంత ఉపయోగకరమైన సాధనంగా గుర్తింపు పొందింది.
లైబ్రరీల్లో ఒకే రచయిత పేరు అనేక విధాలుగా నమోదు కావచ్చు. ఉదాహరణకు "ఆర్ కె నారాయణ్", "ఆర్.కె.నారాయణ్", "ఆర్ కె. నారాయణ్" వంటి రూపాల్లో ఉండవచ్చు. ఇవి శోధనలో గందరగోళాన్ని సృష్టిస్తాయి. ఓపెన్ రిఫైన్ ద్వారా అలాంటి రికార్డులను ఒకే ప్రమాణ రూపంలోకి మార్చవచ్చు.
ఓపెన్ రిఫైన్‌ను అధికారిక వెబ్‌సైట్ నుంచి ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇది విండోస్, లినక్స్, మాక్ వంటి అన్ని ఆపరేటింగ్ సిస్టమ్‌లలో పనిచేస్తుంది. ఇన్‌స్టలేషన్ ప్రక్రియ కూడా చాలా సులభంగా ఉంటుంది.
ముందుగా జావా ఇన్‌స్టాల్ అయి ఉండాలి. తర్వాత ఓపెన్ రిఫైన్ ఫైల్‌ను డౌన్‌లోడ్ చేసి అన్‌జిప్ చేసి, ప్రోగ్రామ్‌ను ప్రారంభిస్తే ఇది అయిన తర్వాత దానిని శుభ్రపరచడానికి అనేక సాధనాలు అందుబాటులో ఉంటాయి.
ఇందులో "ఫేసెటింగ్" అనే సౌకర్యం చాలా ముఖ్యమైనది. దీని ద్వారా ఒక కాలమ్‌లో ఉన్న విలువలను సమూహాలుగా చూడవచ్చు. ఉదాహరణకు ఒక లైబ్రరీ డేటాబేస్‌లో "పబ్లిషర్" కాలమ్‌లో ఎన్ని రకాల ప్రచురణకర్తలు ఉన్నారో సులభంగా తెలుసుకోవచ్చు.
"క్లస్టరింగ్" అనే మరో సౌకర్యం ద్వారా ఒకే విధంగా కనిపించే పదాలను గుర్తించి ఒకే రూపంలోకి మార్చవచ్చు. ఉదాహరణకు "యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్" మరియు "హైదరాబాద్ యూనివర్సిటీ" అనే పదాలను ఒకే రూపంగా మార్చవచ్చు. ఇది ముఖ్యంగా బిబ్లియోగ్రాఫిక్ డేటా నిర్వహణలో చాలా ఉపయోగపడుతుంది.
ఓపెన్ రిఫైన్‌లో "జనరల్ రిఫైన్ ఎక్స్‌ప్రెషన్ లాంగ్వేజ్" అనే భాష ఉంటుంది. దీనిని సంక్షిప్తంగా "జి ఆర్ ఈ ఎల్" అని పిలుస్తారు. దీని ద్వారా డేటాను ఆటోమేటిక్‌గా మార్చవచ్చు. ఉదాహరణకు తేదీలను ఒకే ఫార్మాట్‌లోకి మార్చడం, అక్షరాలను చిన్నవిగా లేదా పెద్దవిగా మార్చడం, ఖాళీ విలువలను గుర్తించడం వంటి పనులు చేయవచ్చు.
లైబ్రరీల్లో మెటాడేటా నాణ్యత చాలా ముఖ్యమైనది. ఒక పుస్తకానికి సంబంధించిన రచయిత పేరు, ప్రచురణ సంవత్సరం, అంశం, ఐఎస్‌బిఎన్ సంఖ్య వంటి వివరాలు సరైన రూపంలో లేకపోతే శోధనలో సమస్యలు వస్తాయి. ఓపెన్ రిఫైన్ ద్వారా ఈ మెటాడేటాను సరిచేయవచ్చు.
ఇది "వికీడేటా" వంటి బాహ్య డేటాబేస్‌లతో కూడా అనుసంధానం చేయవచ్చు. ఉదాహరణకు ఒక రచయిత గురించి అదనపు పెరుగుతోంది. విశ్వవిద్యాలయాలు, పరిశోధన కేంద్రాలు, డిజిటల్ ఆర్కైవ్ ప్రాజెక్టులు దీనిని ఉపయోగిస్తున్నాయి. ముఖ్యంగా "నేషనల్ డిజిటల్ లైబ్రరీ" వంటి ప్రాజెక్టుల్లో డేటా నాణ్యతను మెరుగుపరచడానికి ఇలాంటి సాధనాలు అవసరం అవుతున్నాయి.
అయితే కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. సాంకేతిక పరిజ్ఞానం లేకపోతే కొత్త వినియోగదారులకు మొదట్లో కొంత క్లిష్టంగా అనిపించవచ్చు. అలాగే భారీ పరిమాణంలో డేటా ఉంటే అధిక కంప్యూటర్ మెమరీ అవసరం అవుతుంది. కానీ సరైన శిక్షణ ఉంటే ఈ సమస్యలను అధిగమించవచ్చు.
ఓపెన్ రిఫైన్ వల్ల సమయం ఆదా అవుతుంది. డేటా నాణ్యత పెరుగుతుంది. మానవ తప్పిదాలు తగ్గుతాయి. పరిశోధన విశ్వసనీయత పెరుగుతుంది. లైబ్రరీల్లో శోధన సామర్థ్యం కూడా మెరుగుపడుతుంది.
భవిష్యత్తులో కృత్రిమ మేధస్సు ఆధారిత డేటా నిర్వహణ వ్యవస్థల్లో కూడా ఓపెన్ రిఫైన్ వంటి సాధనాలకు ప్రాధాన్యం పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా డిజిటల్ హ్యూమానిటీస్, డిజిటల్ ఆర్కైవింగ్, రీసెర్చ్ డేటా మేనేజ్‌మెంట్ రంగాల్లో ఇది మరింత కీలకంగా మారుతుంది.
మొత్తానికి ఓపెన్ రిఫైన్ అనేది ఆధునిక లైబ్రరీ సైన్స్‌లో అత్యంత ఉపయోగకరమైన డేటా క్లీనింగ్ మరియు డేటా ట్రాన్స్‌ఫర్మేషన్ సాధనం. డేటా నాణ్యతను మెరుగుపరచడంలో, పరిశోధన విశ్వసనీయతను పెంచడంలో, డిజిటల్ సమాచార నిర్వహణను సమర్థవంతంగా చేయడంలో ఇది కీలక పాత్ర పోషిస్తోంది.

# మీ నిస్తేజమే మీ ఓటమి

మనిషి మనసు
ఆశ నిరాశల పుట్ట
ఆనందాలకు
ఆందోళనలకు అడ్డ
ఆకాంక్షలకు
ఆయువు పట్టు
మనిషికి కోపం వద్దు
సహనం సహకారం హద్దు
నిరాశను వీడాలి
ఆశావహ దృక్పథంతో
అడుగులు వేయాలి
నిస్తేజం వద్దు
లక్ష్యసాధనే హద్దు కావాలి
మిమ్మల్ని ఓడించేది
మీ ప్రత్యర్థులు కాదు
మీలో ఉన్న నిస్తేజం
నిర్లక్ష్యం ఉదాసీనత
పోటీ దారులతో
మేలు జరుగుతుంది
మెరుగైన స్థితిలో
ఉండాలన్న కోరిక
మిమ్మల్ని చురుకుగా
ఆలోచింప చేస్తుంది
మీ లోసృజన నవకల్పన
సామర్థ్యాలు నైపుణ్యాలు
పెంచుకుంటారు
మీలో నిస్తేజం
నిర్లక్ష్యం ఆవరిస్తే
ఉన్నదానితో సంతృప్తి
మొదలైఎదుగాలన్న ఆశ
చచ్చిపోతుంది
మిమ్మల్ని ఓడించేది
ప్రత్యర్థులు కాదు
మీ నిస్తేజం
నిస్తేజాన్ని వీడండి
మీ వృద్ధి కోసం
మీరే పోటీపడండి
సృజనాత్మక
ఆలోచనలతో
తెలివైన నిర్ణయాలు
తీసుకుంటారు
అప్పుడు మీరు
విజయ సాధిస్తారు
ఉజ్వల భవిష్యత్తుతో
ఉన్నత స్థాయిలో రాణించి
ఉత్తమ పౌరులుగా ఎదగండి



నేదునూరి కనకయ్య

# సహాయమా... సాహసమా..




కరీంనగర్ బస్టాండ్ ముందు రోడ్డుపై చేయి లాగుతూ వాన నీ నడుపుతున్న యువకులు రోడ్డుపై ఉండి పట్టించుకోని పోలీసులు.

## ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయ టర్మ్ ఎండ్ పరీక్షలు జూన్ 1 నుండి ప్రారంభం



**జనసైన్యం సిటి**
ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) దేశ వ్యాప్తంగా జూన్, 2026 టర్మ్ ఎండ్ పరీక్షలు 1 జూన్, 2026 నుండి జూలై 21 వ తేదీ వరకు నిర్వహిస్తున్నారని ఇగ్నో హైదరాబాద్ ప్రాంతీయ కేంద్రం రీజనల్ డైరెక్టర్ ఐతీ.". ఎవఅన్ఫ్‌వంష్ట్రఝుతీశ్రీబ పేర్కొన్నారు. ఈ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తమ హాల్ టిక్కెట్లను ఇగ్నో వెబ్ సైట్ ఙఙఙ.అస్త్రఅశీబ.ఖఎ.ఱఅ నుండి డౌన్లోడ్ చేసుకోవాలని వారు సూచించారు. హాల్ టికెట్ తో పాటు తప్పకుండా యూనివర్సిటీ ఐడెంటి కార్డు తీసుకురావాలని, నిర్ణీత సమయం కన్నా ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని పేర్కొన్నారు.
అదేవిధంగా పరీక్షా కేంద్రంలోకి ఏవిధమైన మొబైల్ ఫోన్స్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను తీసురావద్దని, విద్యార్థులు యూనివర్సిటీ పేర్కొన్న నిబంధనలను పాటించవలెనని వారు పేర్కొన్నారు.

## టిడిపి నేతల పై సోషల్ మీడియా లో అసత్య ప్రచారాలు మానుకోవాలి

**జనసైన్యం సిటి**



**తెలుగుదేశం పార్టీ నేతల పై ఇటీవల కొందరు కావాలని సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు ఆరోపణలు చేస్తున్నారని వాటిని ఇక ముందు పునరావృతం కాకుండా,అట్లాంటి ప్రచారాలు మానుకోవాలని టిడిపి మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యం హితవు పలికారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తెలుగు ప్రజల ఆరాధ్యుడు అయిన స్వర్గీయ నందమూరి తారక రామారావు పై మరియు జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు పై మరియు యువగళం రథసారధి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటీ శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ పై ఇటీవల సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలు, వ్యక్తిగత విమర్శ లను తెలుగుదేశం పార్టీ మాజీ రాష్ట్ర అధికారి ప్రతినిధి దామెర సత్యం తీవ్రంగా ఖండించారు.తెలుగుదేశం పార్టీ పురుడు పోసుకున్నది హైదరాబాద్ నడిబొడ్డునే అని మర్చిపోవద్దు అన్నారు.తెలుగు ప్రజల అభివృద్ధి సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్న మరియూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను ప్రపంచం పటం లో ఆవిష్కరించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. యువగలం రథసారధి యువతకు ఆదర్శప్రాయుడు కార్యకర్తలు సంక్షేమ నిధి సృష్టికర్త శ్రీ లోకేష్ బాబు అని అన్నారు. వీరి పై అసత్య ప్రచారాలు చేయడం వారి అవివేకానికి నిదర్శనం అని అన్నారు,ఇలాంటి చర్యలను మానుకోవాలని అన్నారు.**

# పెరిగిన ధరలకు అనుగుణంగా పెంపు లేదు

**జనసైన్యం సిటి**
తెలంగాణ అవతరణ దినోత్సవం నుండీ రేవంత్ రెడ్డి ప్రకటించిన వేతనాల పెంపులో శాస్త్రీయ భద్రత లేదని పెరుగుతున్న ధరలు కనుగుణంగా కనీసవేతనాలు పెంచాలని కనీస వేతనము రూ. 26000 నిర్ణయం చెయ్యాలని సీఐటీయూ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల రమేష్ డిమాండ్ చేశారు. 14 ఏండ్ల తర్వాత రాష్ట్రంలో కనీస వేతనాలు సవరించడం ఆహ్వానించదగ్గ విషయమేనని తెలిపారు. జూన్ 2 నుంచి ఈ సవరించిన వేతనాలు అమలు చేస్తామని, కోటి 11 లక్షల మంది కార్మికులకు ప్రయోజనం కలుగుతుందని వారు ప్రకటించారని గుర్తు చేశారు. ఈ ప్రకటించిన వేతనాలు పెరిగిన ధరలకు అణుగుణంగా లేవని విమర్శిం చారు. కార్మికులు, కార్మిక సంఘాలు చేసిన డిమాండ్లను పట్టించుకోకపోవడం తీవ్ర అసంతృప్తిని కలిగించిందని పేర్కొన్నారు. వేతనాల పెంపుదల కోసం క్యాబినెట్ సబ్ కమిటీ వేశామని, దేశానికే ఆదర్శవంతంగా ఉండేలా శాస్త్రీయ పద్ధతిలో కనీసవేతనాల పెంపుదల చేస్తామని సీఎం ప్రకటించారని గుర్తు చేశారు. ఆచరణలో చిత్తశుద్ధి లోపించిందని తెలిపారు. అ శాస్త్రీయమైన పద్ధతిలో వేతనాలను ప్రకటించారని పేర్కొన్నారు. కనీస వేతనాలను రాష్ట్రంలో 3 జోన్లుగా విభజించారనీ, మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాల్టీలు, గ్రామీణ ప్రాంతాలుగా విభజించి వేతనాలు వేర్వేరుగా ప్రకటించడం తగదని పేర్కొన్నారు. వేతనాలను 4 క్యాటగిరీలుగా విభజించి అన్ని రంగాల్లో ఒకే రీతిలో పెంచడం వల్ల గతంలో ఎంప్లాయిమెంట్‌లో వివిధ రకాల పనులకు ఆయా రకాలుగా ఉన్న పద్ధతి లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీని వల్ల నష్టం జరుగుతుందని తెలిపారు. కనీస వేతనాల పెంపుదల సందర్భంగా కరువుభత్యం గురించి ప్రస్తావించకపోవడంతో కార్మికులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. పెరిగిన వేతనాలు కూడా 4 క్యాటగిరీల్లో అన్‌స్కిల్డ్ వర్కర్లకు రూ. 16 వేలు, సెమిస్కిల్డ్ వర్కర్లకు రూ. 17వేలు , స్కిల్డ్ వర్కర్లకు రూ. 18,500, హైస్కిల్డ్ వర్కర్లకు రూ. 20వేలు పెంచినట్టు సీఎం ప్రకటించారని గుర్తు చేశారు. ఇందులో ఒక్క అన్‌స్కిల్డ్ వర్కర్లకు తప్ప మిగితా వారికి బేసిక్ కరువుభత్యం కలుపుకుని ఇప్పటికే వస్తున్న జీతానికి, పెరిగిన దానికి పెద్ద తేడా ఏమీ లేదని తెలిపారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా తగ్గే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టు లేబర్ జీవో నెం 11 ప్రకారం ఇప్పటికే రాష్ట్రంలో కార్మికులు రూ. 13,098 నుంచి రూ. 23,683 వరకు వేతనాలు పొందుతున్నారని తెలిపారు. దీన్ని బట్టి చూస్తే ప్రభుత్వం పెంచింది పెద్దగా ఏమి లేదని విమర్శించారు. జీవో 4లో స్కిల్డ్ కార్మికుడికి వేతనం రూ. 19,572 ఉండగా సీఎం ప్రకటించిన వేతనం రూ. 18,500లు మాత్రమేనని పేర్కొన్నారు. గతంతో పోలిస్తే రూ. 1072 తగ్గిందని తెలిపారు. దీంతో పాటు బీఆర్ఎస్ అధికారంలో ఉండగా కనీస వేతనాల సలహామండలి బోర్డు అన్ స్కిల్డ్ కార్మికుడికి కనీస వేతనం రూ. 18,009, కరువుభత్యాన్ని ఒక్కొక్క పాయింట్‌కు రూ. 12గా సిఫారసులు చేశారని గుర్తు చేశారు. దీంతో పాటు 2021 జూన్ 25న అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం 5 జీవోలను జారీ చేసిందని తెలిపారు. వాటికి కాంగ్రెస్ ప్రభుత్వం గెజిట్ కూడా విడుదల చేయలేదని పేర్కొన్నారు. ఇప్పటి వరకు అనుసరించాల్సిన ఏ ప్రామాణికాన్ని కూడా పరిగణనలోకి తీసుకోలేదని విమర్శించారు. కార్మిక సంఘాలు, కనీస వేతనాల సలహామండలి సిఫారసులను పరిగణనలోకి



తీసుకోకుండా మంత్రివర్గ ఉపసంఘం పేరిట కనీస వేతనాలు ప్రకటించటమేంటని ప్రశ్నించారు. ప్రభుత్వం కనీస వేతనం రూ. 26 వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలు, 1948 కనీస వేతనాల చట్టం, డాక్టర్ ఆక్ట్రాయి ఫార్ములా, సుప్రీంకోర్టు తీర్పులకు అనుగుణంగా వేతనాలు పెంచలేదని తెలిపారు. శాస్త్రీయంగా లెక్కిస్తే రూ. 32వేలు వస్తుందనీ. అయినప్పటికీ కార్మిక సంఘాలు కనీస వేతనం రూ. 26 వేలు ఉండాలని డిమాండ్ చేస్తున్నాయని గుర్తు చేశారు. కార్మిక సంఘాల డిమాండ్లను పరిగణనలోకి తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించిన కనీస వేతనాలను సవరించాలని డిమాండ్ చేశారు.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరం పరిష్కరించాలి

**జనసైన్యం సిటి**
ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి.. క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. మొత్తం ప్రజావాణికి 188 దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణి కార్యక్రమాన్ని సీఎంఓ అధికారులు పర్యవేక్షిస్తున్నారని.. సిబ్బంది నిబంధనలు పాటిస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీ పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. శాఖల వారీగా పెండింగ్ లో ఉన్న లోకాయుక్త, ఎన్ హెచ్‌ఆర్సీ తో పాటు కోర్టు కేసుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.
రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి




రెడ్ క్రాస్ సేవలను విస్తరించేందుకు, వరదలు, విపత్తులు, ఆపద వేళ బాధితులకు సహాయం అందించేందుకు ఉద్యోగులు రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యత్వం పొందాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు తెలంగాణ సమాజం అండగా నిలవాలి



**జనసైన్యం సిటి**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన కుటుంబాలతో పాటు ఎన్నో పోరాటాల్లో భాగమైన తెలంగాణ ఉద్యమకారులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసింది.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే, ఉద్యమకారులను గుర్తించి అందరికి 250 గజాల ఇంటి స్థలాన్ని ఇస్తామని హామీ ఇచ్చి రెండున్నర సంవత్సరాలు దాటిన తర్వాత ఇప్పుడు గుర్తింపుకోసం కమిటీని వేసింది అందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నం. ప్రభుత్వం మొదలుపెట్టిన కార్యక్రమాన్ని అమలు చేయించుకోవడం కోసం తెలంగాణ ఉద్యమకారులు ఐక్య పోరాటాల ద్వారా వారి హక్కులను సాధించుకోవాలని, రాష్ట్ర సాధన కోసం త్యాగపూరిత పోరాటాలు చేసిన ఉద్యమకారులకు తెలంగాణ సమాజం అండగా నిలవాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర కన్వీనర్ గోధుమల కుమారస్వామి అన్నారు.ఉద్యకారుల హక్కుల సాధన కోసం హనుమకొండ జిల్లా కేంద్రం ఏకశిల పార్క్ టానూ నాయక్ విగ్రహం నుండి అమరవీరుల స్థూపం,అంబేద్కర్ సెంటర్ వరకు జరిగిన ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సబ్బండ వర్గాల వారు త్యాగపూరిత ఉద్యమాలు చేసినారని, రాష్ట్ర సాధన వల్ల తెలంగాణలోని అన్ని రాజకీయ పార్టీల బడా నాయకులు, ఉద్యోగస్తులు,పెద్ద వ్యాపారస్తులు బాగుపడ్డారని, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమాలు చేసి వారి విలువైన ప్రాణాలను, సమయాన్ని పోగొట్టుకొని త్యాగపూరిత ఉద్యమాలు చేసిన ఉద్యమకారులు మాత్రం కనీస గుర్తింపుకు నోచుకోక అన్యాయానికి గురయ్యారని అన్నారు. బిఆర్ఎస్ పాలనలో నిర్లక్ష్యానికి గురైన ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తానని,తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి 250 గజాల ఇంటి స్థలాలను ఇస్తామని ఎన్నికల వేళ ప్రకటించి అధికారంలోకి వచ్చి రెండున్నర ఏండ్లు గడిచిన తర్వాతనైనా కమిటీని వేయడం అభినందనీయం యుద్ధ ప్రాతిపదికన పునరావాసం కల్పన కార్యక్రమాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుల ఐకాస రాష్ట్ర కో కన్వీనర్ సాధం రాజన్న మాట్లాడుతూ తెలంగాణ కోసం పోరాటం చేసిన ఉద్యమకారులు నేడు వారి హక్కుల కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఏర్పడిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఉద్యమకారులను గుర్తించి వారికి సహాయం అందించడం కోసం ఏర్పాటు చేసిన కమిటి తాత్సారం చేయకుండా ఉద్యమకారులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, అన్ని ప్రభుత్వ పథకాలలో ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం నియమించిన కమిటీ విధి విధానాలను వెంటనే ప్రకటించాలని, ఉద్యమకారుల గుర్తింపు కోసం సీనియర్ ఉద్యమకారులు లేకుండా రాజకీయ నాయకులతో కమిటీ వేస్తే అది రాజకీయ పార్టీల మధ్య గొడవలకు దారి తీస్తుంది తప్ప ఉద్యమకారులను గుర్తించి సంక్షేమం అందించేదిగా ఉండదని అన్నారు. రాజకీయాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా ఉద్యమకారులను గుర్తించాలని, ఉద్యమకారుల భాగస్వామ్యంతో కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాకు ఒక ఉద్యమకారుల కమిటీ వేయడం మంచిదని, ఉద్యమకారులను గుర్తించడానికి ప్రాతిపదిక ఏంటో అనే విషయంలో ప్రభుత్వ పెద్దలు మల్లగుల్లాలు పడుతున్నారనీ అన్నారు. ఆయా రంగాల్లో ఉద్యమించిన వారిని తెలంగాణ ఉద్యమకారులుగా గుర్తించి వారికి గుర్తింపు కార్డులు జారీ చేస్తే చాలా గౌరవంగా ఉంటుందని అన్నారు. ఈ ర్యాలీలో వివిధ సంఘాల నాయకులు జైసింగ్ రాథోడ్, భట్టు రాజేందర్, నవరత్న ఆనంద్, సయ్యద్ గౌస్, చాపర్తి కుమార్ గాడ్గే, జన్ను పద్మ, ఎదునూరి రాజమౌళి, కూకట్ల విజయ, జల్లెల కృష్ణమూర్తి, కొడపాక దేవి, డోలక్ యాదగిరి, రామగిరి బిక్షపతి, సమ్మయ్య రాథోడ్, రజనీ కాంత్, సురాసి విక్రమ్, తాడిశెట్టి క్రాంతి కుమార్, శోభ, జుబేర్, నయీం, ఠాకూర్ మోతీ సింగ్, దొమ్మాటి రవీందర్, గంధం గంధం శోభ, పూలక్క, చెరుకు ప్రవీణ్ కుమార్, అయిషా నస్రీన్, షేక్ అక్రమ్, ఎం ఎన్ అహ్మద్, రహమాన్, కక్కెర్ల ప్రభాకర్ కేడెల ప్రసాద్, మంద వీరస్వామి, పొడేటి ప్రశాంత్, చిలువేరు రామచంద్రం, సుధమల్ల అశోక్, గడ్డం శరత్, గురిమిల్ల రాజు, కట్టన్న, రుద్రోజు నవీన్, ముకుందాచారి తదితరులు పాల్గొన్నారు.

## దుర్శేడ్ గౌడ్స్ యూత్ నూతన కమిటీ ఏర్పాటు



**జనసైన్యం సిటి**

నూతన యూత్ గౌడ సంఘ అధ్యక్షులుగా పూదరి మహేష్ గౌడ్ ,ఉపాధ్యక్షులు బుర్ర హరీష్ గౌడ్ ,ప్రధాన కార్యదర్శి భూసారపు కొమురయ్య ,క్యాషియర్ న్యాలం శ్రీకాంత్ ,డైరెక్టర్స్ గాపాలకుర్తి శివ గౌడ్ ,కొయ్యడ ప్రశాంత్ గౌడ్ ,మడ్డి పవన్ గౌడ్ ,బుర్ర రమేష్ గౌడ్ ,కొయ్యడ అనిల్ గౌడ్ ,బుర్ర మహేష్ గౌడ్ ,నేరెళ్ల క్రిష్ణ గౌడ్,న్యాలం వీరయ్య గౌడ్,న్యాలం భుమయ్య గౌడ్,ఇక్కుర్తి అనిల్ గౌడ్, పూదరి ప్రశాంత్ గౌడ్ ,వీరిని గౌడ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో నియమించడం జరిగింది.

## ఈదురుగాలుల బీభత్సం కుప్ప కూలిన భద్రాద్రి గ్రానైట్ షేడ్ లు

**జనసైన్యం సిటి**

కొత్తపల్లి మండలం బావ్‌పేట ఆసిఫ్‌నగర్ వద్ద ఇటీవల వీచిన బలమైన ఈదురుగాలులకు 'భద్రాద్రి గ్రానైట్స్' పరిశ్రమ షెడ్లు కుప్పకూలాయి. ఈ ప్రమాదంలో భారీ గ్రానైట్ కటింగ్ యంత్రాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. సుమారు కోటి రూపాయలకు పైగా ఆస్తి నష్టం వాటిల్లిందని నిర్వాహకులు కన్నీరుమున్నీరయ్యారు. ప్రకృతి వైపరీత్యంతో తీవ్రంగా నష్టపోయిన తమను ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు.



# మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ అరెస్ట్



**జనసైన్యం సిటి**

దశాబ్ద కాలంగా పోలీసులకు చిక్కకుండా తప్పించుకుంటున్నాడు... ఎవరిని అడిగినా చనిపోయాడని చెప్తున్నారు. చనిపోయాడనుకున్న ఆ కరుడుగట్టిన నేరస్తుడిని వలవేసి పట్టుకున్నారు కరీంనగర్ రూరల్ పోలీసులు. కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ అయిన మహ్మద్ అబ్దుల్ వాజిద్ అలియాస్ ఖాలీద్ అలియాస్ ధూమ్ ఖాలీద్ గత పదేళ్లుగా పోలీసులకు చిక్కకుండా తప్పించుకుని తిరుగుతున్నాడు. ఇంజనీరింగ్ విద్యార్థినిపై మానభంగానికి పాల్పడిన తరువాత ధూమ్ ఖాలీద్ పై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేశారు. తీవ్రంగా చితకబాదిన ఖాలీద్ కాళ్లపై బండరాళ్లతో మోదారు. అతన్ని ఆసుపత్రికి తరలించగా రెండు కాళ్లను తీసేశారు వైద్యులు. ఈ కేసులో పోలీసులు అరెస్ట్ చేయగా బెయిల్ పై బయటకు వచ్చిన తరువాత ధూమ్ ఖాలీద్ పరార్ అయ్యాడు. అప్పటి నుండి కరీంనగర్ వైపు కన్నెత్తి చూడకుండా మహారాష్ట్రలోని పలు చోట్ల షెల్టర్ తీసుకుంటున్నాడు.

**కాళ్లు పోయినా...**

కరీంనగర్ పోలీసుల మోస్ట్ వాటెండ్ లిస్టులో ఉన్న ధూమ్ ఖాలీద్ కాళ్లు లేకపోయిన మహారాష్ట్రలో తన నేర ప్రవృత్తిని కొనసాగిస్తునే ఉన్నాడు. మహారాష్ట్రలోని నాగపూర్, నాందేడ్, చంద్రపూర్ బల్లార్ష తదితర ప్రాంతాల్లో గ్యాంగులను ఏర్పాటు చేసుకుని నేరాలకు పాల్పుడుతున్నట్టుగా పోలీసుల విచారణలో తేలింది. బిక్షగాడి వేషంలో దర్గాల వద్ద షెల్టర్ తీసుకుంటూ వాహనాల్లో తిరుగుతూ నేరాలకు పాల్పడుతున్నట్టుగా పోలీసుల విచారణలో తేలింది.

**కరీంనగర్ లో...**

హైదరాబాద్ లో పలు క్రిమినల్ కేసులకు పాల్పడిన ధూమ్ ఖాలీద్ కరీంనగర్ పోలీసులకు మోస్ట్ వాంటెడ్ అని చెప్పాలి. పలు కేసుల్లో శిక్ష కూడా పడిన ఖాలీద్ పై కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో 5, వన్ టౌన్ లో 2, టూ టౌన్ లో 1 కేసు నమోదు కాగా మహారాష్ట్రలోని నాందేడ్, నాగపూర్, బల్లార్ష, చంద్రపూర్ లలో కేసులు నమోదయ్యాయి. చైన్ స్నాచింగ్, గ్యాంగ్ రేప్, దారి దోపిడీలకు పాల్పడే ముఠాలను ఏర్పాటు చేసుకున్న ధూమ్ ఖాలీద్ నేర ప్రవృత్తిలోకి యువతను లాగేవాడు. అయితే కరీంనగర్ లో పలు ప్రాంతాల్లో ధూమ్ ఖాలీద్ పాల్పడిన నేరాలపై చాలా వరకూ కేసులు నమోదు కాలేదని తెలుస్తోంది. దాదాపు వంద ఘటనలకు సంబంధించిన ఫిర్యాదులు పోలీసులకు ఇవ్వలేదు.

**పోలీసుల ఆరా...**

అయితే కరీంనగర్ లోని మూడు పోలీస్ స్టేషన్ లలో క్రిమినల్ కేసులు నమోదయిన ధూమ్ ఖాలీద్ ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పర్చాలని పోలీసులు గత కొంతకాలంగా శ్రమిస్తున్నారు. అతని గురించి వాకబు చేయగా చనిపోయాడన్న సమాధానమే రావడంతో పోలీసులు అతని ఆచూకి దొరకడం కష్టమేనని అనుకున్నారు. హైదరాబాద్ సమీపంలోని మేడిపల్లి ప్రాంతంలో పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ధూమ్ ఖాలీద్ భార్యను చంపాలని గత ఆరు నెలలుగా ప్రయత్నిస్తున్నాడని పోలీసుల విచారణలో తేలింది. ఆమెను హతమార్చేందుకు స్కెచ్ వేయడంలో భాగంగానే ఖాలీద్ కరీంనగర్ పరిసర ప్రాంతాల్లో తిరుగుతున్నట్టుగా పోలీసులు సమాచారం అందుకున్నారు. సోమవారం ధూమ్ ఖాలీద్ కరీంనగర్ వచ్చాడన్న సమాచారం అందుకున్న కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ధూమ్ ఖాలీద్ ను అదుపులోకి తీసుకున్నారు. ఇంజనీరింగ్ విద్యార్థిని రేప్ చేసిన కేసులో అతన్ని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పర్చారు. మిగతా కేసుల్లో కూడా ధూమ్ ఖాలీద్ ను పోలీసులు అరెస్ట్ చేసేందుకు రంగం సిద్దం చేస్తారు. ఇదే సమయంలో ఆయనపై శిక్షలు పడినందున ఆయన జైలుకే పరిమితం అయ్యే అవకాశాలు ఉన్నాయి. పదేళ్లుగా పోలీసులకు దొరకకుండా తప్పించుకుంటున్న ధూమ్ ఖాలీద్ ను పట్టుకోవడంలో సఫలం అయిన కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డితో పాటు పోలీసు సిబ్బందిని కరీంనగర్ సీపీ గౌష్ ఆలం ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి మోస్ట్ వాంటెడ్ క్రిమినల్స్ పట్టుకునేందుకు కరీంనగర్ రూరల్ పోలీసులను ఆధర్శంగా తీసుకోవాలన్నారు. సీఐ నిరంజన్ రెడ్డి బృందాన్ని కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. పరారీలో ఉన్న నిందితులను పట్టుకునేందుకు స్పెషల్ టాస్క్ పెట్టడం అభినందనీయమన్నారు. ఘరానా క్రిమినల్ అయిన ధూమ్ ఖాలీద్ ను పట్టుకోవడంపై కరీంనగర్ ప్రజల్లో కూడా హర్షం వ్యక్తం అవుతోంది. ఇలాంటి కరుడుగట్టిన నేరస్తుడు జైల్లోనే ఉండేలా చూడాలని, బయటకు వస్తే మరిన్ని దారుణలకు ఒడిగట్టే ప్రమాదం ఉందని నగర వాసులు అంటున్నారు. ధూమ్ ఖాలీద్ చేసిన నేరాలను గమనించి అతనికి కఠిన శిక్షలు పడే విధంగా పోలీసులు చొరవ చూపాలని కోరుతున్నారు.

# రివెంజ్ పాలటిక్స్ కి పెట్టింది పేరు బి.ఆర్.ఎస్




**జనసైన్యం సిటి**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీపీఎస్ విధానంతో లారీల కొరత, అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోవడం వంటి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, నియోజకవర్గ రైతులను తన కుటుంబ సభ్యులుగా భావించి చొప్పదండి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం గారు పనిచేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.

కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ నియోజకవర్గానికి చెందిన పలువులు కాంగ్రెస్ నేతలతో కలిసి పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఇటీవల మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. మొన్న అర్ధరాత్రి వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దే ఉండి, ఒక ఎమ్మెల్యేగా కాకుండా మానవత్వంతో రైతుల బాధను అర్ధం చేసుకొని స్వయంగా లారీ ఎక్కి ధాన్యం తరలింపును పర్యవేక్షించిన మేడిపల్లి సత్యం గారిని మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ గారు లారీ ఎక్కి వస్తావా.. బస్సు ఎక్కి వస్తావా అంటూ పాటలు పాడుతూ వ్యంగ్యంగా మాట్లాడటం సరికాదని వారు విమర్శించారు.

గత బీఆర్ఎస్ పాలనలో "అన్నా మాకు నీళ్లు కావాలి" అని రైతులు అడిగితే, "ఈ ఏడాది రాళ్ల వాన పడి పంట కొట్టుకుపోయిందని అనుకోండి" అని నాటి ముఖ్యమంత్రి, నాటి మంత్రులు మాట్లాడటం వల్ల రైతులు ఎంతగానో ఆవేదన చెందారని గుర్తుచేశారు.

గంగాధరకు డిగ్రీ కళాశాల మంజూరు
ఆర్నకొండ నుండి మల్యాల వరకు రోడ్డు నిర్మాణం
కొండగట్టు ఆలయ అభివృద్ధికి రూ.36 కోట్లు మంజూరు
ఇలాంటి నిర్మాణాత్మక పనులతోనియోజకవర్గంలో "మేడిపల్లి సత్యం అభివృద్ధి రాజ్యాంగమే" నడుస్తోందని, బీఆర్ఎస్ నేతలే స్వయంగా కాంగ్రెస్ ప్రభుత్వ పనులను ప్రశంసించిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు.నారాయణపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రం ఘటనలో ఎమ్మెల్యే సత్యం ని టార్గెట్ చేస్తూ, రైతులపై కేసులు పెట్టారని సుంకే రవిశంకర్ చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని ఖండించారు. పూడూరు, గంగాధరలో ధర్నాలు జరిగినా కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరిపైనా కేసులు పెట్టలేదని స్పష్టం చేశారు.వరద కాలువ విషయంలో నీటిపారుదల శాఖ మంత్రిని కలిసి ముంపు బాధితులకు పరిహారం అందించాలని, చుక్కనీరు వృధా కాకుండా చూడాలని సత్యం గారు కృషి చేస్తున్నారని తెలిపారు.

రాజకీయాలకు అతీతంగా రైతులకు సహాయం చేయాల్సిన సమయంలో ఆరోపణలు చేయడం సరికాదని, నియోజకవర్గ ప్రజలు మేడిపల్లి సత్యం గారిని తమ కుటుంబ సభ్యుడిగా చూసుకుంటున్నారని పేర్కొన్నారు. రైతుల సెంటిమెంట్‌తో రాజకీయాలు చేస్తే ప్రజలు క్షమించరని హెచ్చరించారు.

నారాయణపూర్ సర్పంచ్ బాబా లక్ష్మి మధు మాట్లాడుతూ మేము నారాయణపూర్ గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన నెల రోజుల నుండి ప్రతి గ్రామ సభలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు వచ్చి ఇబ్బందులకు గురి చేస్తు, ప్రతి గ్రామ సభను అడ్డుకుంటున్నారు. అధికారులు కూడా గ్రామానికి వస్తే వారిని బెదిరిస్తూ ఇబ్బందులకు గురి చేస్తే వారు రావడానికి భయపడుతున్నారు. నిన్న ఐకెపి సెంటర్లో జరిగిన సంఘటన గ్రామ సర్పంచ్ కు గాని, గౌరవ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారికి గాని ఎలాంటి సంబంధం లేదు, అది వారి వ్యక్తిగత విషయము. అక్కడ ఉన్న నిర్వాహకురాలిని సుంకే రవిశంకర్ అనుచరులు వ్యక్తిగతంగా దూషిస్తూ బెదిరించడంతో వారు పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయడం జరిగింది. నారాయణపూర్ ముంపు గ్రామానికి సంబంధించి గతంలో శాసనసభ్యులుగా ఉన్న సుద్దాల దేవయ్య, బొడిగెశోభ, సుంకే రవిశంకర్ గాని ముంపు గ్రామాల ప్రజలకు నష్టపరిహారం గురించి ఒక్కసారి కూడా మాట్లాడిన సందర్భం లేదు, ప్రస్తుత శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గారు నిండు అసెంబ్లీ సభలో నారాయణపూర్ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి ప్రస్తావించిన విషయం నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు. మేడిపల్లి సత్యం గారు 23 కోట్ల నష్టపరిహారం మంజూరు చేపించి ముంపు గ్రామాల ప్రజలను ఆదుకోవాలని చూస్తే, అది చూసి ఓర్వలేని బీఆర్ఎస్ పార్టీ వారు కాంగ్రెస్ పార్టీకి ఎక్కడ పేరు వస్తుందో అని ఆటంకాలు సృష్టించి, అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారు. దీని వెనుక మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్ ఉన్నారని ఆరోపిస్తున్నాం అని అన్నారు.

విలేకరుల సమావేశంలో గంగాధర మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంత్రి మహేందర్, మాజీ అధ్యక్షులు పురుమల్ల మనోహర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, తాడి జెర్రీ సర్పంచ్ రామిడి రాజిరెడ్డి, నాయకులు రుద్ర మల్లేశం, సాయిని ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



30 Years OF EXCELLENCE
Siddartha
GROUP OF SCHOOLS
INSPIRE. EMPOWER. ACHIEVE
IVY
CBSE
HIGH SCHOOL
Proud Moment!
TREMENDOUS RESULTS IN
POLYCET-2026
A LEGACY OF LEADERSHIP & EXCELLENCE
KARIMNAGAR DISTRICT
1st
RANK
A Legacy of Leadership!
Best from Karimnagar,
Pride of Siddartha Group of Schools
R. SRI ANSHITH
HT.No: 3111144
MARKS
119/120
STATE RANK
21st
KARIMNAGAR DISTRICT
1st RANK
Guidance.
Motivation.
Success.
Under the leadership of
Dasari Sripal Reddy
Chairman, Siddartha Group of schools
Heartfelt Congratulations!
Your Hard Work,
Dedication and Determination
have made us all
extremely proud.
Keep Shining!
DREAM BIG.
WORK HARD.
ACHIEVE THE BEST.

# ఐ.ఐ.టి అడ్వాన్స్‌డ్ ఫలితాలలో "అల్ఫోర్స్" అఖండ విజయం















జనసైన్యం సిటి

ఐ.ఐ.టి అడ్వాన్స్డ్- 2026 ఫలితాలలో మా అల్ఫోర్స్ విద్యార్థులు వివిధ క్యాటగిరీలలో జాతీయస్థాయిలో అద్భుత ర్యాంకులు సాదించారు. కె. ప్రజ్ఞాన్ దీపక్ 75 వ ర్యాంకు సాధించగా, సి. హెచ్. లక్ష్మీహాసిని 400, ఎన్. రత్నప్రకాశ్ 497, బి. లిఖిత్ సాయి 785, ఎమ్. వశిష్ఠ 800, బి. స్పందన 954, కె. ధనుష్ 1294, ఎమ్. జోహన్ 1400, పటేల్ అక్షయ 1488, సి.హెచ్. అభిరామ్ రావు 1618, ఎ. సత్యవర్ధన్ 1678 ర్యాంకులు సాధించి "అల్ఫోర్స్" ఖ్యాతిని మరింత పెంచారని ఈ సందర్భంగా తెలియజేయుచున్నాను.

1,000 లోపు 6 మంది విద్యార్థులు, 2,000 లోపు 11 మంది విద్యార్థులు, 3,000 లోపు 19 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించడము విశేషం.

పటిష్ట ప్రణాళికతో విద్యాబోధన, నిరంతర పర్యవేక్షణ మరియు విద్యార్థుల అహర్నిషలు కృషి ఇంతటి ఘనవిజయానికి తోడ్పడ్డాయి. ఎప్సెట్-2026లో మా అల్ఫోర్స్ విధ్యార్థులు అద్భుత ర్యాంకులు సాధించారు.

కరీంనగర్ జిల్లాలో ప్రప్రధమంగా ఐ.ఐ.టి. కోచింగ్ అంధించి అనేక మంది విధ్యార్థులు ప్రతిష్టాత్మక ఐ.ఐ.టి.లలో సీట్లు సాధించే విధంగా తీర్చిదిద్దిన మొదటి మరియు ఏకైక విద్యాసంస్థ అల్ఫోర్స్ అని ఈ సంధర్భంగా తెలియజేయుచున్నాను. ప్రతీ సంవత్సరం అల్ఫోర్స్ అందించిన అద్భుతమైన ఐ.ఐ.టి కోచింగ్ ద్వారా ఐ.ఐ.టిలలో సీట్లు సాధించిన విద్యార్థుల సంఖ్య అనూహ్యంగా పెరగడం విశేషం.రాబోయే నీట్-2026 ఫలితాలలో కూడా మా అల్ఫోర్స్ చిన్నారులు అద్భుత ర్యాంకులు సాధిస్తారని నేను విశ్వసిస్తున్నాను.ఐఐటి-2026 ఫలితాలలో అద్భుత ర్యాంకులు సాధించిన మా అల్ఫోర్స్ అణిముత్యాలను మరియు వారి తల్లిదండ్రులను మన: స్పూర్తిగా అభినందిస్తున్నాను మరియు ఇంతటి ఘనవిజయానికి తోడ్పడిన మా అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేయుచున్నాను.